


Volume IV - Issue VII
July 2021
విద్యార్థి వెలుగు
శిష్యత్వం

# శిష్యత్వం

**"కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి" (మత్తయి 28:19).**

శిష్యుడనగా 'నేర్చుకునేవాడు' అని అర్థం. నేర్చుకునేవానికి నేర్పించే వారు కావాలి. దేవుని ప్రేమతో అన్ని విషయాలలో క్రీస్తు ప్రభువులో ఎదిగేలా సహాయపడాలి. క్వయిట్ టైమ్, లేఖనాల ధ్యానం, ప్రార్థనా జీవితం, జవాబుదారీతనం ఇలా ఆత్మీయ ఎదుగుదలకు అవసరమైన అనేక అంశాలను నేర్పాలి. అందుకే విద్యార్థి పరిచర్యలో గ్రాడ్యుయేట్స్‌ది ఒక గురుతర బాధ్యత. రాబర్ట్ కోల్‌మన్ గారి మాటల్లో చెప్పాలంటే సాక్ష్యాత్తు ప్రభువే తన చివరి మాటల్లో "మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి" అన్నారంటే ఆ మాటలు ఎంత ప్రత్యేకమైనవో, విలువైనవో గుర్తించాలి. అది దేవుని ఆజ్ఞ గనుక మనందరం తప్పక అవలంబించవలసిన బాధ్యత మనపై ఉన్నది. మరి మనం ఈ విషయాన్ని తగినంత శ్రద్ధతో అనుసరిస్తున్నామా లేదా అని ఒకసారి గమనించి పరిశీలించుకోవాలి. "ఇది మన హృదయ స్పందన కాకపోతే అది మన లోపంగా గుర్తించి సరిచేసుకోవాలి" అని అంటారు రాబర్ట్ కోల్‌మన్.



గ్రాడ్యుయేట్లే విద్యార్థులకు ఆదర్శంగా, మాదిరిగా ఉండి వారిని బలపరచాలి. ఈ విషయాన్ని మన ఇయు, ఇజియఫ్ సభ్యులందరూ తీవ్రంగా తీసుకుంటే తప్ప విద్యార్థి పరిచర్యను బలపరచలేమని గుర్తించాలి.

విద్యార్థి పరిచర్యను శక్తిమంతంగా మన దేశంలో నిర్మించాలంటే మనందరమూ 'శిష్యత్వ శిక్షణ' ఇచ్చుటలో సఫలీకృతం కావాలి.

ఇప్పటివరకు 'సీరియస్'గా తీసుకోని వారు ఇకనుండి తీవ్రంగా శ్రమించాలి. ఒక్కొక్కరి మీద దృష్టి పెట్టి ప్రార్థనాపూర్వకంగా నిలబెట్టాలి. ప్రభువు యెదుట ఓ మంచి విద్యార్థి పరిచర్యగా మనలను ప్రభువు మెచ్చుకుంటే ఎంత బావుణ్ణు. విద్యార్థుల క్వయిట్ టైమ్, ప్రార్థనా జీవితం, కౌన్సిలింగ్, వారి కుటుంబ నేపథ్యం, వారి ఇంటి వారి గురించి తెలుసుకోవడం, క్యాంపస్ శోధనలపై చర్చ, దేవుని సంకల్పాలను విద్యార్థుల జీవితాల్లో గ్రహించేలా సాయపడడం... ఇవన్నీ నేర్పడం శిష్యత్వంలో భాగమే! అట్టి కృప, సహాయం పరిశుద్ధాత్మ దేవుడు సమృద్ధిగా మనకు దయజేయును గాక!

**రాజేష్ దాసరి,**
స్టేట్ సెక్రెటరీ (డిసిగ్నేట్),
యు.ఇ.యస్.ఐ–టి.యస్, హైదరాబాద్

**JULY 2021**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక


| | |
|---|---|
| ఏది సరైన ఎంపిక? | 4 |
| Facing Fears | 7 |
| హత్తుకోవడం త్యాగంతో కూడినది | 9 |
| Right Now! | 13 |
| దేవుని బట్టి ధైర్యం తెచ్చుకో... | 20 |
| ఎరిక్ లిడెల్ | 22 |
| గుర్తొచ్చిన శిష్యత్వం | 26 |
| Mulugu | 28 |
| ఆసా | 29 |


## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor:
Mr.K.John Bhushanam, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount to Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount to Ph. 9491595765

**Note:** This account is only for VV & Literature purchases

Themes for
**Aug'21 : True Security (Evangelism Related)**
**Sep'21 : Leadership in Times of Crisis**

**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**

# పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్)



ప్రియమైన యు.ఇ.యస్.ఐ-టి.యస్ సభ్యులకు ప్రభు క్రీస్తు నామంలో శుభములు. మన స్టాఫ్, స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ మరియు స్టాఫ్ కో-ఆర్డినేటర్స్ బేస్ ప్లేసులు జూన్ 1, 2021 నుండి మారినవి. వారి కొరకు అలాగే పరిచర్య నిమిత్తం ప్రార్థించండి.

**సెంట్రల్ తెలంగాణ**

స్టాఫ్: హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
హైదరాబాద్ -సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి-సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్టన్
స్టాఫ్ కో-ఆర్డినేటర్: వికారాబాద్ - సహో.బి.రామకృష్ణ

**నార్త్ తెలంగాణ**

స్టాఫ్: కరీంనగర్ - సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ : ఆదిలాబాద్ - సహో. సి.రఘుపతి
స్టాఫ్ కో-ఆర్డినేటర్ : మంచిర్యాల - సహో. కె.కిరణ్ కుమార్

**వెస్ట్ తెలంగాణ**

స్టాఫ్: సంగారెడ్డి - సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష
కామారెడ్డి-సహో.సి.సిహెచ్.నాగరాజ్

**సౌత్ తెలంగాణ**

స్టాఫ్: కోదాడ - సహో. సి.హెచ్.ప్రభాకర్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: మహబూబ్‌నగర్ - సహో. రాజ్ కుమార్
స్టాఫ్ కో-ఆర్డినేటర్: నల్గొండ - సహో.సుధాకర్

**ఈస్ట్ తెలంగాణ**

స్టాఫ్: వరంగల్ - సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
స్టాఫ్ కో-ఆర్డినేటర్: ఖమ్మం - సహో.పి.నాగేశ్వరరావు

- స్టేట్ సెక్రటరీ
యు.ఇ.యస్.ఐ-టి.యస్

శిష్యత్వం ప్రత్యేకం

# ఏది సరైన ఎంపిక?



– వై.ఎస్.ఎస్.సుభాస్కర్

“ఒకని యెదుట సరియైనదిగా కనపడు మార్గము కలదు అయితే తుదకు అది మరణమునకు త్రోవ తీయును.

ఒకడు నవ్వుచుండినను హృదయమున దు:ఖముండ వచ్చును. సంతోషము తుదకు వ్యసనమగును.

భక్తి విడిచినవాని మార్గము వానికే వెక్కసమగను మంచివాని స్వభావము వానికే సంతోషమిచ్చును” (సామె 14:12–14).

“అన్నిటి యందు స్వాతంత్ర్యము కలదుగాని అన్ని చేయదగినవి కావు అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదుగాని నేను దేనిచేతను లోపరుచుకొననొల్లను” (1 కొరింథీ 6:12).

“కుమారుడు (యేసుక్రీస్తు) మిమ్మును స్వతంత్రులనుగా చేసినయెడల మీరు నిజముగా స్వతంత్రులైయుందురు” (యోహాను 8:36).

స్వేచ్ఛలేని మానవ జీవితం అర్ధరహితం. ఎంచుకోలేని స్వేచ్ఛ వ్యర్థం. పరిష్కారం లేని తప్పుడు ఎంపిక ప్రమాదకరం. దేవుడు తన పోలికలో మానవుని స్వేచ్ఛా జీవిగా సృజించాడు. ఆది ఆదాము దైవాజ్ఞను దిక్కరించి స్వేచ్ఛను దుర్వినియోగం చేయడం ద్వారా, చేయకూడని దానిని ఎంచుకొని మరణాన్ని, శాపాన్ని కొనితెచ్చుకున్నాడు. తద్వారా మానవజాతి అంతా మరణానికి, శాపానికి లోనయింది. ఈనాడు క్రీస్తును అంగీకరించినవారు కూడా నిజజీవితంలో సరైన స్వేచ్ఛను వినియోగింపక లోక సంబంధమైన వాటితో బేరీజు వేసుకుని దైవ నిర్ణయాన్ని ధిక్కరించి తద్వారా జీవితంలో శాంతి, సమాధానం, నెమ్మది లేక నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు.

యేసుక్రీస్తు శిష్యునిగా, విశ్వాస విద్యార్థిగా దైనందిన జీవితంలో దేవుని చిత్తానికి వ్యతిరేకమైన నిర్ణయాలు తీసుకుంటే



> “ **విద్యార్థిగా ఉన్నప్పుడే దేవుని చిత్తానికి లోబడి నిర్ణయాలు తీసుకోవడం మొదలైతే భావి జీవితంలో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చినప్పుడు కష్టంగా భారంగా అనిపించదు.**

మన జీవితాల్లో కూడా పైకి నవ్వుతూ, సంతోషించుచున్నట్లుగా కనిపించవచ్చు కానీ లోలోపల (హృదయంలో) ఎంతో దుఃఖంతో ఉండవచ్చు. దేవుని చిత్తానికి విధేయత చూపి దృఢమైన నిర్ణయాలు తీసుకున్నప్పుడే యేసుక్రీస్తు యొక్క మంచి శిష్యునిగా ఉండగలం. దేవుని చిత్తమును జరిగించువాడు “నా సహోదరుడును, నా సహోదరియు, నా తల్లియు” అని యేసుక్రీస్తు ప్రభువు చెప్పెను. కావున ఆయన చిత్తాన్ని ఎరిగి సరైన నిర్ణయాలు తీసుకోవడం వలన దేవునితో మంచి సంబంధాన్ని కలిగియుండగలం.

విద్యార్థిగా ఉన్నప్పుడే దేవుని చిత్తానికి లోబడి నిర్ణయాలు తీసుకోవడం మొదలైతే భావి జీవితంలో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చినప్పుడు కష్టంగా భారంగా అనిపించదు. చాలావరకు మనం ఎదుర్కొనే సమస్యలు యాదృచ్ఛికంగా సంభవించవు. అవి మనం తీసుకున్న తప్పుడు నిర్ణయాల ఫలితమే. “బహుశా నీ చిత్తం పరలోకమందు నెరవేరునట్లు భూమియందును నెరవేరును గాక!” అని ప్రార్థించడం, యధావిధిగా మన చిత్తం నెరవేరునట్లుగా నిర్ణయాలు తీసుకోవడం మన జీవితంలో అలవాటైపోయింది. ఈ రోజుల్లో తెలిసినా తెలియకపోయినా సులువుగా అనాలోచితంగా వాడేపదం దేవుని చిత్తం. కొన్నిసార్లు విశ్వాసులంగా మనం కూడా దేవుని చిత్తంలో ఉన్నామని భ్రమించే అవకాశముంది. తమ నిర్ణయం సరైనదని ఎలాగైనా దేవుడిని ఒప్పించగలమని అనుకునేవారి లాగా కాక ఆయన హృదయాన్ని మనస్సును తెలుసుకొని ఆయన చిత్తాన్ని జరిగించే వారి పక్షమున ఆయన ఉంటాడనేది జగమెరిగిన సత్యం. కావున మన అనుదిన జీవితంలో ఎదురయ్యే సమస్యలకు మనం తీసుకునే నిర్ణయాలు దేవుని చిత్తానుసారంగా ఉంటే మనం తీసుకున్న నిర్ణయాలను బట్టి దేవుడు మహిమపరచబడతాడు. అంతేకాక మనకు, ఇతరులకు ఆశీర్వాదకరంగా ఉంటుంది.

మన ఇ.జి.యఫ్ సభ్యులు విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలను ఏవిధంగా ఎదుర్కోవాలో చెప్పి దేవుని కొరకు ధైర్యంగా జీవించేలా ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులు ప్రతి రోజు మౌనధ్యాన సమయం కలిగి ఉండేలా ప్రోత్సహిస్తున్నారు. ప్రతి సమస్యకు దేవుని వాక్యంలో పరిష్కారం కనుగొనగలమని సమస్యలకు భయపడక దేవునిపై ఆధారపడి నిర్ణయాలు తీసుకునేలా విద్యార్థులకు బోధిస్తున్నారు. మన విద్యార్థులు ఎదుర్కొనే సవాళ్లలో ప్రాముఖ్యమైనది చదువు. వారిని జ్ఞానపరమైన, మానసిక, సామాజిక, ఆర్థిక, విషయాలు ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి. విద్యార్థులు తమ విషయ పరిజ్ఞానంలో కొదువ కలిగినవారుగా ఉన్నారు. “మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగ దయచేయువాడు” (యాకోబు 1:5). “యెహోవాయే జ్ఞానమిచ్చువాడు తెలివియు వివేచనయు ఆయన నోటి నుండి వచ్చును” (సామె 2:6). విద్యార్థులు దేవుని మహిమార్థమై కష్టపడి చదవవలసిందే.

ఒక విద్యార్థి తన భవిష్యత్తులో ఏ కోర్స్ చేయాలి? ఏ కాలేజీలో చేయాలి? ఎక్కడ ఉండి చదువుకోవాలి? అనే సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వీటి విషయంలో తొందరపాటు నిర్ణయాలు కాకుండా దేవుని సన్నిధిలో కనిపెట్టి దేవుని వాక్యాన్ని ఆధారం చేసుకొని ముందుకు సాగాలి. ఉదా: ఒక ఇ.యు. విద్యార్థి తను కళాశాల హాస్టల్లో ఉండి చదువు కొనసాగిస్తున్నాడు. కొన్ని రోజుల తరువాత తను కళాశాల హాస్టల్‌లో కాకుండా తన ఫ్రెండ్‌తో కలసి బయట రూమ్‌లో ఉండాలని నిర్ణయించుకుని తన లగేజీ సర్దుకొని వెళ్తున్న క్రమంలో దేవుడు తనతో నీవు బయట రూమ్‌లో కాదు హాస్టల్‌లోనే ఉండాలని చెబుతున్నట్లుగా గ్రహించాడు. ఆలోచనకు విధేయుడై తిరిగి తను హాస్టల్‌కు తిరిగి వెళ్తున్న సందర్భంలో తనతో పాటు హాస్టల్లో ఉండి చదివే విద్యార్థి గట్టిగా పేరు పెట్టి పిలుస్తూ దగ్గరికి వచ్చి తాను అనుభవిస్తున్న మానసిక క్షోభ గురించి తనతో పంచుకొని ఆరోజు తను ఆత్మహత్య చేసుకోవాలన్న నిర్ణయానికి వచ్చినట్లుగా తెలియజేశాడు. ఇ.యు విద్యార్థి తన స్నేహితునితో యేసుక్రీస్తు ప్రభువు యొక్క ప్రేమను, త్యాగాన్ని

గూర్చి సువార్త ప్రకటించగా అదే సమయంలో తన స్నేహితుడు దేవుని అంగీకరించి ఆత్మహత్య నిర్ణయాన్ని వదిలి, క్రీస్తు కొరకు జీవించేలా నిర్ణయం తీసుకున్నాడు. ఆ తర్వాత తాను అనేకమందికి సువార్తను ప్రకటించే సువార్తికునిగా జీవిస్తున్నాడు. అంటే ఒక విశ్వాస విద్యార్థిగా నీవు తీసుకునే సరియైన నిర్ణయాలు దేవుని మహిమపరచటానికి మరియు ఇతరులకు కూడా ఆశీర్వాదకరంగా ఉంటుందని గ్రహించాలి. కొంతమంది విద్యార్థులు గ్రాడ్యుయేట్లు చెప్పే దైవ సంబంధమైన విషయాలను బట్టి నిర్ణయాలు తీసుకుంటున్నట్లుగా ఉంటూ తిరిగి లోకసంబంధమైన, కుటుంబ, సామాజిక ఒత్తిళ్లకు లోనై దేవుని చిత్తానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు.

కొంతమంది అవివాహిత గ్రాడ్యుయేట్లు వారు తమ వివాహ సంబంధమైన విషయాల్లో తప్పుడు నిర్ణయాలను చేస్తున్నారు. వివాహ సంబంధమైన దైవ బోధనలను వింటూ దేవుని చిత్తానికి వ్యతిరేకంగా తల్లిదండ్రులకు, కట్నకానుకలకు, సామాజిక, ఆర్థికపరమైన విషయాలకు ప్రాముఖ్యతనిచ్చి కుటుంబంలో సంతోషం, సమాధానం కోల్పోయి సహవాసమునకు దూరమైన వారిని కూడా మనం చూస్తున్నాం. కొంతమందైతే అవిశ్వాసులను కూడా వివాహం చేసుకుంటున్నారు. ఎంత బాధాకరం, భయంకరం కదా! కొంతమంది అవివాహిత గ్రాడ్యుయేట్లు దేవుని చిత్తానికి విధేయత చూపి లోక సంబంధమైన, ఆచార సాంప్రదాయాలకు, కట్నకానుకలకు, అందచందాలకు, ప్రాంతీయ, ఆర్థిక సామాజిక అంశాలకు లొంగిపోకుండా దేవుని మహిమార్థమై అనేకులకు ఆశీర్వాదకరంగా మాదిరికరంగా జీవిస్తున్నారు.

నీ జీవితంలో దేవుని చిత్తాన్ని ఎలా తెలుసుకోవాలి? ఈ ప్రశ్న చాలా ప్రాముఖ్యమైనది. దేవుని చిత్తాన్ని తెలుసుకోవడానికి కొన్ని పద్ధతులను మనం చూద్దాం.

**1. నిర్ణయాన్ని స్పష్టం చేయడం**

నిర్ణయించుకునే ముందు మీరు తీసుకోవాల్సిన నిర్ణయం గురించి మీకు స్పష్టమైన దృఢమైన ఆలోచన ఉండాలి. దేవుని సంకల్పానికి మాత్రమే లోబడాలనే మనస్సు కలిగి ఉండాలి. "దేవా నీ చిత్తము నెరవేర్చుట నాకు సంతోషం" (కీర్తనలు 40:8).

**2. దేవుని నుండి జ్ఞానం పొందాలి**

దేవుని చిత్తం కనుగొనుటలో అత్యంత ప్రాముఖ్యమైన పద్ధతి దేవుని వాక్యం. దేవుడు నీపట్ల తనకున్న చిత్తాన్ని ఆయన దగ్గరే ఉంచుకోడు దానిని మనకు తెలియజేస్తాడు. మీ జీవితాన్ని ఆయన కోసం ఎలా గడపాలో దేవుడు తెలియజేస్తాడు. దైవ జ్ఞానాన్ని పొందడానికి ఆయనకు భయపడాలి. ఆయనకు భయపడటం అంటే ఆయనను గౌరవించడమే. "నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది" (కీర్త 119:105). దేవుని వాక్యం మన ప్రస్తుత మరియు భవిష్యత్తులో మనం ఎటు వెళ్లాలో తెలియజేసే దిక్సూచి లాంటిది.

**3. ప్రార్థన**

నిర్ణయం తీసుకోవడంలో దేవుని మార్గదర్శకత్వం కోరేటప్పుడు మీరు దేవుని వాక్యంలో ఏమి చదువుతున్నారు మరియు ఇతర క్రైస్తవ విశ్వాసుల నుండి ఏమి విన్నారో వాటిని అనుసరించడానికి కావలసిన దైవ సహాయం కోసం ప్రార్థించాలి. ప్రభువుని నమ్మండి మరియు మీకు కావలసిన జ్ఞానం ఇవ్వమని ఆయనను అడగండి. మీరు నిర్ణయాలు తీసుకోవలసి వచ్చినప్పుడు ప్రత్యేక సమయం ప్రార్థన కోసం వినియోగించడం చాలా తెలివైన విషయం. అప్పుడు ఆయన చిత్తానుసారంగా నిర్ణయాలు తీసుకోవడానికి దేవుడే సహాయం చేస్తాడు (యిర్మీయా 33:3, ఫిలిప్పీ 4:6-7).

**4. ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను పరిగణలోనికి తీసుకోవడం**

కొన్ని క్లిష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చినప్పుడు కొన్ని రోజులు వారాలు నెలలు పట్టే అవకాశముంది అలాంటప్పుడు తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దు మీరు తీసుకోవాల్సిన నిర్ణయాలను అర్థం చేసుకోవడానికి సమయం కేటాయించండి సలహాలు తీసుకోండి బైబిలు అధ్యయనం చేయండి ప్రార్థించండి (లూకా 14:28).

**5. దేవునిపై విశ్వాసముంచు, నిర్ణయం తీసుకో**

దేవుడు మనకు ఎప్పుడూ మార్గనిర్దేశనం చేస్తాడు దేవుని చిత్తములో మార్పు ఉండదు మనం ఏ స్థితిలో ఉన్నా దేవుని పై విశ్వాసం ఉంచడమనేది అతి ప్రాముఖ్యమైనది. "నీ మార్గమును యెహోవాకు అప్పగింపుము నీవు ఆయనను నమ్ముకొనుము ఆయన నీ కార్యము నెరవేర్చును" (కీర్త 37:5). "యెహోవా నిన్ను నిత్యము నడిపించును" (యెషయా 58:11).

**ముగింపు**

ఏది ఏమైనా మన జీవితంలో ప్రభువు చిత్తం నెరవేర్చడం చాలా ప్రాముఖ్యమైన విషయం. "మరియు మాట చేత గాని క్రియచేత గాని, మీరేమి చేసినను ప్రభువైన యేసుద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరట చేయుడి" (కొలస్సీ 3:17). "మీరేమి చేసినను అది మనుషుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తం అని మనస్ఫూర్తిగా చేయుడి; మీరు ప్రభువైన క్రీస్తునకు దాసులై యున్నారు" (కొలస్సీ 3:24). ప్రభువు అట్టి కృపను దయజేయును గాక! ●

**Bibliography**

FINDING GOD'S WILL (RIGHT CHOICES). JESSE WISNEWSKI.

వై.ఎస్.ఎస్.సుభాస్కర్, ఎస్ఎ (గణితం), నర్సాపూర్, మెదక్ జిల్లా.



శిష్యత్వం ప్రత్యేకం

# FACING FEARS

"I heard you in the garden, I was afraid, because I was naked" said Adam (Gen 3:10).

This is the first time fear entered into the human race due to disobedience of Adam. Ever since man faces fear in one form or the other. Many times he finds it difficult to cope up and overcome. Fear is real. Fear is an unpleasant human emotion, a feeling of anxiety and agitation caused by the presence of danger, evil, pain etc. There is fear about finances, loosing a job, not able to pay bills, find a life partner, scoring marks in the exams etc. Fear is a common phenomenon and it captivates from child to aged, peasant to philosopher, beggar to billionaire. While some ponder why fear, others go the extreme steps of taking their lives, not able to cope up fear. Bible is not without answers to these questions and we are blessed to have practical principles that we can overcome fear from the pages of scriptures.

## Where Does Fear Come From

Bible clearly says that fear does not come from God. Though fear entered into human race through disobedience, God has made plan of redemption to counter it through the blood of Christ. Because of our old sin nature, fear comes to even redeemed persons, but we have a way out. Many times fear comes from our own minds and imaginations. Just because we imagine these things happening, that doesn't mean they will happen or that they will be as painful as we think. That's why psychologists like to say that fear stands for 'Fantasied Experiences Appearing Real'. Because fear is all about what MIGHT happen not what WILL happen.

Let us consider some common areas where fear grips us as disciples and what the bible says about it:

### 1. Fear of people

Most of us crave the approval of other people or we fear rejection or disapproval. Often we think the best way to manage this is to avoid people. We selectively let people into our lives and allow even fewer to go deep and really know us.

- Discipleship is impossible without vulnerability. You have the perfect approval of a perfect God and have nothing to fear from others. Trust God and love others. "Fear of men will prove a snare, but whoever trusts in the Lord is kept safe" Prov 29:25.

### 2. Fear of sharing our faith

In case of sharing our faith, we have a fear that it will offend someone, or have them think less of us.

- But perfect love helps drive that fear away. Because love always places someone else's needs above our own. As long as we are sharing gospel out of love for others, we wont be focussed on how they are going to respond or

what they are going to think of us. Love is greater than fear and John points out in 1 John 4:18 'there is no fear in perfect love.'

### 3. Fear of failure

Many of us are afraid of failing at least some of the times. Fear of failure is called 'ATYCHI PHOBIA'. When we allow that fear, it hinders us to move forward and achieve our goals. Fear of failure can be linked to many causes. For instance, having critical or unsupportive parents is the cause to some people, because they are routinely undermined or humiliated in childhood, they carry those negative feelings in adulthood. Experiencing a traumatic feeling at some point in your life can also be a cause.

- We should never forget that when we come to Christ, He dealt us in toto: past, present and future. The past need not captivate us. Our confidence is not on our feelings, but on the truth. 'The truth shall set you free' John 8:32.

### 4. Fear of Future

Every person, whether a believer or unbeliever, have fear of future. Everyone faces this fear because future is uncertain. It brings so many questions, like what if I do not get through my exams, what if I do not get good job, what if I loose my job, what if my marriage breaks, what if I make a wrong choice in my life, what if I get deadliest disease, what if my children do not settle in their lives, what if after retirement no body cares for me and the with so many 'what ifs'. You feel lost and directionless, despairing about which way to go wondering about God's will. You are at a cross road insecure and unsure of next step.

- Many times this fear comes out of imagination not real. Bible says that the root of fear is distrust in the Lord. We tend to forget in fear that God is omnipotent and omniscient. When we are weak God is strong. When we become His child, remember that God takes the responsibility of holding our hands. We should always trust His providence at every situation.

### Fear of God

Contrary to the above fears, there is one fear that is required for every disciple of Christ, that is fear of God. Every disciple is required to have the fear of God. It is filial fear, reverence towards the Lord. People like Joseph, Daniel exercised the fear of God at the face of temptation and opposition, thereby exalting God in their work places. The fear of God shall keep us from the fear of men. It keeps us from committing sin and it keeps us to become prey to the lowest things of the world.

God's will for every disciple is that he or she must be free from fear enjoying the goodness of salvation. However, as we face the challenges at every stage in life, we must be prepared to counter the fear by following the principles of the scripture.

Let us remember that 'Every opportunity to fear is an opportunity to trust God.' Therefore the Psalmist rightly says in Psalms 56:3-4, "Whenever I am afraid, I will trust in you. In God will I put my trust. I will not fear. What can flesh do to me?"

### Take Away Principles

As disciples of Christ, when we undergo the trauma of fear, let's remember

1. Acknowledge its presence - Don't pretend it does not exist
2. Identify its cause – real or imaginary
3. Change our focus – requires deliberate action
4. Focus on the word of God – internalise the word
5. Trust God at every situation – It requires humility
6. Have a person/group whom you can confide – share, pray and get comfort/ relief

May we be disciples of Christ – growing and enjoying the peace of Christ – free from fear. •

**Bibliography:** Dr.Charles Stanley on Overcoming Fears

**Lilly Stanley Jones,** Lecturer in Economics and senior graduate of Mancherial EGF



# హత్తుకోవడం త్యాగంతో కూడినది

**- యం.గాలెయ్య**

ప్రస్తుతపు చిట్టితెర (స్మార్ట్ ఫోన్) ప్రపంచంలో చాలామందికి చాలా కష్టంగా మారిన పని ఏమిటంటే 'పాస్‌వర్డ్'లను గుర్తు పెట్టుకోవడం. ఎవరితో మాట్లాడుతున్నారో, ఎవరితో చాటింగ్ చేస్తున్నారో, ఏమి చూస్తున్నారో, ఏమి చేస్తున్నారో ఎవరికి తెలియకుండా ఉండడం కోసం స్మార్ట్ ఫోన్‌లో ప్రతి యాప్‌కి పాస్‌వర్డ్, ప్రతి అకౌంట్ పాస్‌వర్డ్, ప్రతి చాటింగ్‌కు ఒక పాస్‌వర్డ్, ప్రతి ఫోటోకు ఒక పాస్‌వర్డ్. ఇందులో సెక్యూరిటి కంటే సీక్రెట్‌దే పై చెయ్యి. విశ్వాసులలో కూడా చాలామంది 'పాస్‌వర్డ్' బాధితులే, సీక్రెట్‌కే తమ ఓటు.

ప్రస్తుత రోజులలో చాలామంది విశ్వాస విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు తమ ఫోన్‌లతో పాటు, తమ గుండెలలో చాలా విషయాలను రహస్యంగా ఉంచుకుంటున్నారు. చాలా విషయాలు వ్యక్తిగతమైనవి అంటూ వాటికి గుడి కట్టి, గుండెలలో గోప్యంగా ఉంచుకుంటూ, దాచుకుంటున్నారు.

గత రోజులతో పోల్చితే పరిచర్యలో మార్పులు కనిపిస్తున్నాయి. విద్యార్థుల జీవన శైలి, అలవాట్లు, ఆలోచనలు, వాళ్ళ తీరు మారిపోయినవి. వాళ్ళ ప్రపంచాన్ని వాళ్ళే నిర్మించుకుంటూ, వాళ్ళకు వాళ్ళే

హీరోలుగా మారిపోయారు. ట్రెండ్ ఫాలో అవ్వడం కాదు ట్రెండ్ సెట్ చెయ్యడమే ట్రెండ్‌గా మార్చుకున్నారు. వాళ్ళ రహస్య ప్రపంచంలో నుండి గ్రాడ్యుయేట్స్ దగ్గర పంచుకునే సంగతులు చాలా తక్కువని చెప్పాలి.

ఆలాగా ఓపెన్ మైండ్ లేని విశ్వాస విద్యార్థులను, క్వాలిటీ గల శిష్యులుగా తీర్చిదిద్దటం చాలా కష్టంగా మారుతుంది. అందుకనే కొంతమంది గ్రాడ్యుయేట్స్ అంటి ముట్టనట్లుగా కూడికలకు మాత్రమే వచ్చి వెళ్తుంటారు. అయితే గమనించాల్సిన సంగతి ఏమిటంటే "విద్యార్థి పరిచర్య కాళ్ళు ఎత్తి కూర్చునే పరిచర్య కాదు, కాళ్ళు కడిగే పరిచర్య" అని అర్థం కావాలి.

విశ్వాస విద్యార్థులను శిష్యులుగా తయారు చేసే పనిలో గ్రాడ్యుయేట్స్‌గా మన పని, ప్రయాస, త్యాగం చాలా అవసరం. అయితే గ్రాడ్యుయేట్స్, విద్యార్థులుగా ఉన్నప్పటి రోజులను జ్ఞాపకం చేసుకుంటే, మనం విద్యార్థులంగా ఉన్నప్పుడు శిష్యులుగా, నాయకులుగా తయారు కావడానికి ఎంతమంది గ్రాడ్యుయేట్స్ ప్రయాస ఉందో అర్థమవుతుంది. అప్పుడు ఎంత పొందుకున్నామో అంతే మోతాదులో/స్థాయిలో ఇవ్వగలుగుతున్నామా? అని ఆలోచన చేసుకుందాం.

విశ్వాస విద్యార్థులను శిష్యులుగా తయారు చేయుటలో చాలా ప్రాథమికమైనది వారితో "సరియైన సంబంధాలు" కలిగియుండడం. అట్టి సంబంధాలలో నుండే సరియైన శిష్యుడు తయారవుతాడు. సరియైన సంబంధంలో దాపరికాలు, మోహమాటాలు ఉండవు. ఒకరిని ఒకరు హత్తుకోవడం, అర్థం చేసుకోవడం, అవసరాలు తీర్చుకోవడం ఉంటుంది. విద్యార్థులు భయం లేకుండా మన దగ్గరకు వచ్చి, రహస్యాలు లేని జీవితాలను మనలో పంచుకుంటారు.

శిష్యులుగా తీర్చిదిద్దడానికి, హత్తుకునేంతగా సంబంధాలు ఉండడానికి అవసరమైన 'మాదిరి'లను మనం ఆలోచన చేద్దాం, ఆచరణలో పెడదాం.

**1. ప్రభువు మాదిరి: (యోహాను 13:23,33)**

యోహాను 13:23 వచనాన్ని గమనిస్తే "ఆయన శిష్యులలో యేసు ప్రేమించిన యొకడు యేసు రొమ్మున ఆనుకొనుచుండెను".

శిష్యుడైన యోహానుకు, ప్రభువుకు మధ్యలో ఉన్న చక్కటి సంబంధం అర్థమవుతుంది. యోహానుకు ఆయన రొమ్మున ఆనుకునేంత "చనువు" ఉంది. సరియైన సంబంధంలో చక్కటి స్వేచ్ఛ, అంగీకారం, చనువు మనకు కన్పిస్తాయి.

ప్రభువు, యోహాను 13:33 వచనంలో "నా పిల్లలారా" అని అంటాడు. ఎంత చక్కటి పలకరింపు, పిలుపు.

విశ్వాస విద్యార్థులు మన దగ్గరికి రావడానికి తపించిపోవాలంటే, ఇలాంటి "చనువు" మరియు ఇలాంటి "పలకరింపు" కావాలి.

భీమవరంలో కాంతశ్రీ అక్క సీనియర్ గ్రాడ్యుయేట్. బైబిల్ స్టడీకి వచ్చిన ప్రతి అమ్మాయికి, క్యాంపుకు వచ్చిన ప్రతి అమ్మాయికి, ఇంటికి వచ్చిన ప్రతి అమ్మాయికి, అక్క ఎంత ఆప్యాయంగా ముద్దులు పెట్టి మాట్లాడేది. అమ్మాయిలు అక్కను కలవడానికి తపించిపోయేవారు. అక్క దగ్గర అంత ఆప్యాయత దొరికేది. భీమవరం నుండి వెళ్ళిన ప్రతి అమ్మాయి అక్క ముద్దును రుచి చూససినవారే.

**2. ప్రభువైన యేసు క్రీస్తువారు తన శిష్యులను గమనిస్తే...**

1. వారిని ప్రేమించారు
2. వారి కోసం ప్రార్థన చేశారు
3. వారికి వాక్యాన్ని ఇచ్చారు
4. వారికి బోధించారు

శిష్యత్వంలో ఇవి చాలా ప్రాముఖ్యమైనవి. అయితే ఆయన వాటికి మించి తన శిష్యుల కోసం చాలా దిగి వచ్చారు.

- అవసరాలలో ఇంటికి వెళ్ళారు (మార్కు 1:29)
- అవిశ్వాసంలో అక్కున చేర్చుకున్నారు (మత్తయి 17:17)
- అర్థం కాని విషయాలను అర్థమయ్యేటట్లు చెప్పారు (మత్తయి 16:11)
- అనుమానాలను నివృత్తి చేశారు (యోహాను 20:24-29)
- అపజయాలలో జయమును ఇచ్చారు (లూకా 5:5)
- అపాయాలలో కాపరి అయ్యారు (లూకా 8:23)
- అభ్యంతరపడినప్పుడు బలమిచ్చారు (యోహాను 16:1)
- ఆదేశాలలో ఆలోచన ఇచ్చారు (యోహాను 18:10)
- ఆదరణ సమయాలలో ఆదరణ ఇచ్చారు (యోహాను 11:17-33)
- ఆకలి సమయాలలో ఆహారం ఇచ్చారు.

ఇంకా ఆలోచన చేస్తే అనేకం. ఒక్క మాటలో చెప్పాలంటే "అన్ని విషయాలలో" ఆయన వారితో ఉన్నారు, వారి అన్ని విషయాలను పట్టించుకున్నారు. ఇంతలా అన్ని విషయాలను చూడడమనేది అసాధ్యం కాదు కాని త్యాగంతో కూడుకున్నది. ఇంతలా అన్ని విషయాలలో కాకపోయిన కొన్ని విషయాలనైన పట్టించుకునే గ్రాడ్యుయేట్స్ కోసం విద్యార్థి లోకం ఎదురు చూస్తుంది.

ఇందులో కష్టం ఉంది. ఖర్చు (సమయం, డబ్బు), త్యాగం, తృష్ణ ఉంటుంది. ప్రార్థన, పని కలిసి వెళ్తే పరిచర్య ఫలవతమవుతుంది.

**2. అపొస్తలుని (పౌలు) మాదిరి: 1 తిమోతి 1:1, 1:18 (నా కుమారుడా!)**

పౌలు తిమోతిని తీర్చిద్దిటానికి ఎంతో ప్రసవవేదన పడ్డాడు. ఎంతో కష్టపడి, పెంచి, పోషించి నాయకునిగా చేశాడు. మనం ఈ మాటలలో చూడగలం. పౌలు



> **"విశ్వాస విషయంలో, పరిశుద్ధత విషయంలో, ప్రవర్తన విషయంలో, పరిచర్య విషయంలో, జబ్బుల విషయంలో తిమోతిని పట్టించుకున్నట్లు అర్థమవుతుంది.**

తిమోతితో పాటు చాలా మందిని (తీతుకు, ఒనేసిము...) క్రీస్తులో కన్నాడు, క్రీస్తులో పెంచాడు.

2 తిమోతి 2:1, 4:5 వచనాలను గమనిస్తే విశ్వాస విషయంలో, పరిశుద్ధత విషయంలో, ప్రవర్తన విషయంలో, పరిచర్య విషయంలో, జబ్బుల విషయంలో తిమోతిని పట్టించుకున్నట్లు అర్థమవుతుంది.

పౌలు ఎంతగా పరిచర్య విషయంలో, సంఘ స్థాపనల విషయంలో, మిషనరి ప్రయాణాలలో ఎంత బిజీ అయినప్పటికీ "వ్యక్తులను క్రీస్తులో పెంచడం కోసం సమయం తీసుకొని శిష్యులుగా తయారు చెయ్యడం" మనం చూడగలం.

### 3. అన్న మాదిరి (స్టెరెట్)

యు.ఇ.యస్.ఐ పరిచర్య ఆరంభంలోనే గ్రాడ్యుయేట్–విద్యార్థుల మధ్య దాపరికం లేని సంబంధాలతో ప్రారంభించబడి, కొనసాగుతుంది. నార్టన్ స్టెరట్ గారి జీవితాన్ని గమనించినప్పుడు ఆయన అనేకమంది జీవితాలలో 'అన్న' గా ఉన్నట్లు అర్థమవుతుంది.

శ్యాం కమలేషన్ (ఎఫ్‌యంపిబి), థియోడర్ విలియమ్స్ (ఐఇయం) వ్యవస్థాపకుల జీవితాలలో మరియు సత్యర్తీరావు, పి.సి వర్గీస్ (యు.ఇ.యస్.ఐ స్టాఫ్ వర్కర్స్) జీవితాలలో, ఇంకా అనేకమంది జీవితాలలో చెరగని ముద్రను వేశారు. స్టెరెట్ గారికి ఉన్న మంచి పేరు "ద పర్సన్ హు లిజన్స్" (వినే వ్యక్తి).

ఈ రోజులలో కూడ ప్రార్థించే గ్రాడ్యుయేట్స్‌తో పాటు వినువారు కూడ కావాలి.

### 4. ఆచరణాత్మక మాదిరి

గ్రాడ్యుయేట్స్‌గా, విద్యార్థుల మనోగతాన్ని, వేదనను, దాచుకున్న రహస్యాలను ఒక రోజులో తెలుసుకునే పని కాదు. కొన్ని రోజుల పాటు కొనసాగుతుంది. అయితే మన మీద విద్యార్థులకు నమ్మకం కుదరనంత వరకు మనతో సంబంధాన్ని పెంచుకోరు. వాళ్ళ సంగతులు ఉన్నవి ఉన్నట్లుగా మనతో పంచుకోరు.

ప్రస్తుత విద్యార్థులను శిష్యులనుగా తయారు చేయుటకు, సరైన సంబంధాలు పెంచుకోవడం కోసం కొన్ని ఆచరణాత్మక ఆలోచనలు...

అందుకు విద్యార్థుల యొక్క

#### 1. ఆత్మీయ జీవితం చూడగలగాలి

విశ్వాస విద్యార్థులతో మాట్లాడుతున్నప్పుడే వారి మౌనధ్యానం, వారి ప్రార్థన జీవితం, వారు బైబిల్ స్టడీలకు వస్తున్న విధానం, నేర్చుకుంటున్న విధానం మనం అడగగలం. కొంతమేరకు వారి ఆత్మీయ జీవితపు పరిస్థితిని అర్థం చేసుకోగలం. ఖచ్చితత్వపు కొలమానంలో నుండి చూడకుండా, వారి మీద కనికరపడి వారి మాటలను విందాం, నమ్ముదాం, చెప్పుకునే అవకాశం ఇద్దాం.

#### 2. ఆకలిని చూడగలగాలి

మన విద్యార్థులలో చాలామంది నిరుపేదలు, పేదలు ఉన్నారు. వారు హాస్టల్స్‌లో, రూమ్స్‌లో ఉంటూ సరైన తిండి లేని పరిస్థితులలో ఉంటారు.

వారు మన దగ్గరికి వచ్చినప్పుడు/మనం వారి దగ్గరికి వెళ్ళినప్పుడు వారి ఆకలిని అడగాలి, ఆకలిని చూడగలగాలి మరియు ఆకలిని తీర్చాలి. మన దగ్గరకు వచ్చినప్పుడు వారు ఆకలితో వెళ్ళకుండా చూడగలగాలి.

నాకు భీమవరంలో చంద్రకళ అక్కను అర్థరాత్రి అయినా ''అన్నం కావాలి, ఆకలవుతుంది'' అని అడగగలిగిన చనువు, అవకాశం ఉంది. నేను యంగ్ గ్రాడ్యుయేట్‌గా ఉన్నప్పుడు అక్కవాళ్ళ ఇంటికి వెళ్ళినప్పుడు భోజనం చెయ్యకుండ వచ్చిన రోజు గుర్తు లేదు. చాలా స్పెషల్‌గా చూసేది. చంద్రకళ అక్క, "అమ్మలా నా ఆకలిని" చూసేది. చాలామంది గ్రాడ్యుయేట్స్ ఇండ్లలో ఎన్నిసార్లు ఆకలిని తీర్చుకున్నామో చెప్పలేను అంటే అతిశయోక్తి కాదు.

#### 3. విద్యార్థుల ఆత్మ గౌరవం చూడగలగాలి

విద్యార్థులను మనం కలిసినప్పుడు వారిని కించపరస్తూ తక్కువ చేసి మాట్లాడక పోవడం శ్రేయస్కరం. వారి గౌరవం తగ్గకుండా వారి పొరపాట్లను సరిచేస్తూ, అవసరం మేరకు మన పొరపాట్లు పంచుకుంటూ, వారి పరిస్థితిని అర్థం చేసుకుందాం. వారిలో తప్పులు వెదుకటమే పనిగా కాకుండా తప్పులు సరి చేయుటను పనిగా పెట్టుకోవాలి.

**4. అవసరాలు చూడగలగాలి**

విద్యార్థులు అవసరాల కోసం వేలకు వేలు డబ్బులు ఇవ్వమని చెప్పలేం కాని కొన్ని కనీస అవసరాలు తీర్చ గలిగితే, అవసరాలలో ఉన్నవారికి వంద రూపాయలు, రెండు వందల రూపాయలు అంతకు మించి ఇవ్వగలిగిన మంచిది.

ఈ మధ్య కాలంలో, మా అక్క రెండు జతల బట్టలు ఇచ్చింది. అయితే నా మనసులో ఎప్పుడు సరియైన బట్టలు వేసుకొనని తమ్ముడు గుర్తుకు వచ్చాడు. వెంటనే ఇద్దరం ఒకే టైలర్ షాపులో తనకో జత, నాకు ఒక జత కుట్టించుకున్నాం. డబ్బులు నేనే ఇచ్చాను. నమ్మండి, మరుసటి రోజు నా దగ్గరికి తన కుటుంబ ఆర్థిక పరిస్థితి మొత్తం చెప్పుకోగలిగాడు.

ఈ విధంగా చిన్న చిన్న అవసరాలు టిఫిన్ కోసం, టీ కోసం, బట్టలు కోసం, చెప్పుల కోసం, కొన్ని సార్లు బిర్యాని కోసం డబ్బులు ఇవ్వడం తప్పేమి కాదు.

(మనకు సరిపోని చొక్కాలు, సరిపోయే తమ్ముడికి ఇవ్వండి, ఎంత సంతోషంగా తీసుకుంటారో...)

**5. అనారోగ్యాలను చూడగలగాలి**

హాస్టల్‌లో ఉన్న, అనారోగ్యంతో హాస్టల్‌లో ఉన్నా, జబ్బు చేసి బాధపడుతున్నప్పుడు, కష్టాలలో ఉన్నప్పుడు మనం వారిని చూడగలగాలి.

**6. అనందాలను చూడగలగాలి**

విద్యార్థుల పుట్టిన రోజులను, పరీక్ష ఫలితాల రోజులను, వీడ్కోలు రోజులను చూడగలగాలి. నాకు తెలిసిన ఇయులో పుట్టిన రోజుకు కేక్, పరీక్ష ఫలితాలప్పుడు స్వీట్ పట్టుకుని వెళ్ళే గ్రాడ్యుయేట్స్ ఉన్నారు.

**7. ఆత్మీయ వరాలను, తలాంతులను చూడగలగాలి**

దేవుడు వారికిచ్చిన వరాలను, తలాంతలను చూసి ప్రోత్సహించగలగడం మనం నేర్చుకోవాలి. వాటిని వారు నిర్లక్ష్యం చెయ్యకుండా ఎలా అభివృద్ధి చేసుకోవాలో చెప్పాలి. స్కిట్స్, సింగింగ్, ఆర్టికల్స్ రాయడం, ఇలా ఎన్నో తలాంతులను ప్రోత్సహించాలి, అభినందించాలి.

**8. ఇంటివారితో సంబంధాలు కల్పించుకోవాలి**

సాధ్యమైనంత మేరకు విద్యార్థుల కుటుంబ సభ్యులతో సంబంధాలు కల్పించుకోవాలి. వారు తప్పిపోకుండా ఉండడానికి ఈ విధానం సత్ఫలితాలు ఇస్తుంది. అవసరమైతే వాళ్ళ ఇళ్ళకు వెళ్దాం. వాళ్ళ కుటుంబ సభ్యులను మన సహవాసాలకు ఆహ్వానించి వారి పిల్లల గురించి గొప్పగా చెబుదాం.

**9. అంగీకరించుదాం**

విద్యార్థులను అంగీకరిస్తూ, వారిని సరి చేద్దాం. వారిని ఆదరిస్తూ, హెచ్చరిద్దాం.

పైన ఆలోచనలు, ఆచరణలోనికి తీసుకొని రండి. అప్పుడు చూడండి వాళ్ళ అంతరంగాన్ని మనముందు ఆవిష్కరిస్తారు.

**10. అంతరంగ జీవితాన్ని చూడగలగాలి**

విద్యార్థులు ఖచ్చితంగా తమ జీవితపు రహస్యాలను, దాచుకున్న సంగతులను మన ముందుకు తీసుకు వస్తారు. వారి బలహీనతలు, వారి బలాలు, వారి శోధనలు, వారి పాప జీవితాలు... అంతా మన ముందు పెట్టడానికి ఇష్టపడతారు.

**ఆఖరిగా...**

అస్తవ్యస్థంగా ఉన్న సంబంధాలను సరిచేసుకోవడానికి
హత్తుకునేంతగా సంబంధాలను పునరుద్ధరించు
కోవాడానికి ఆయన (ప్రభువు) మాదిరి
అపొస్తలుని (పౌలు) మాదిరి
అన్న (స్ట్రెరెట్) మాదిరి
ఆచరణాత్మక మాదిరి
మనలను ఆలోచింప జేయును గాక
ఆచరణలోనికి నడిపించును గాక

"విద్యార్థి పరిచర్య కాళ్ళు ఎత్తి కూర్చునే పరిచర్య కాదు విద్యార్థి పరిచర్య కాళ్ళు కడిగే పరిచర్య". ●

**Bibliography:** డా॥టి.యన్. స్ట్రెరెట్ జీవిత చరిత్ర

**యం.గాలెయ్య,** భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు యు.ఇ.యస్.ఐ–ఏపీ సాహిత్య విభాగం సభ్యుడు

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## వార్తలు

- కోవిడ్–19 చికిత్సలో వాడే 2–డియోక్సీ–డి–గ్లూకోజ్ (2–డీజీ) ఔషధం తయారీ, విక్రయానికి డీఆర్‌డీవో నుంచి ఫార్మా కంపెనీ లారస్ ల్యాబ్స్ లైసెన్స్ దక్కించుకుంది.
- తెలంగాణ రాష్ట్రంలో అమల్లోకి వచ్చిన కొత్త జోనల్ వ్యవస్థ ద్వారా అన్ని జిల్లాలకు చెందిన విద్యార్థులు, యువతకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో సమాన వాటా దక్కుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారక రామారావు అన్నారు.




- Andrew Lazurus

A survey conducted in 2020 stated that more people in age of 20+ are feeling lonely and the percentage of 18–24-year-olds thinking about suicide has increased drastically. If you think this doesn't concern you. STOP. Think about your roommate in your hostel, your friends, even your believing friends or the person from whom you used to borrow your notes in college.

Being locked in our homes during the lockdown has probably made us more disconnected. We are more connected to our mobile phones than people around us. While the current crisis has made us think that it is all about me and my family. Let us not forget what we are entrusted with. The expectation is clear from the Lord - "*from everyone who has been given much, much will be demanded; and from the one who has been entrusted with much, much more will be asked – Luke 12:48"*

The need of the hour is to 'find ourselves'. Finding ourselves is the process of evaluating our life in light of why God created us. It is an exercise to recalibrate our life and to live according to His purpose. *He creates each of us by Christ Jesus to join him in the work he does, the good work he has gotten ready for us to do, work we had better be doing – Ephesians 2:10.* God's purpose for us doesn't change even if the circumstances around us do.

What you need to do is allocate at least half a day during which you can check your life across the following areas. Ask yourself these questions, be honest in your responses and put effort to change your life.

**Quiet Time**

How regular are you in your quiet time? Do you do it so you don't feel guilty? What is hindering you from not spending time in meditating God's word? Are you obeying what God has asked you to do? Your quiet time notes are an indicator of the quality of your quiet time.

**Prayer**

Do you spend time exclusively for prayer? Is prayer something you do throughout the day in your mind as a replacement for a scheduled prayer time? What is distracting you from having quality prayer life? Prayer is vital weapon to face and overcome the challenges.

**Fellowship**

Where is majority of your time being spent on? Why don't you want to attend

bible studies or fellowship programs regularly? Fellowship is the glue that gets us through tough times.

## Accountability

Are you spending time with your MPC partners? How are you depending on each other to overcome the challenges you are facing? Do you have a graduate or a senior student as your mentor or accountability partner? No mentor or accountability partner means there is too much hidden in your life.

## Investment

Have you invested your time and energy in knowing and helping your unbelieving friend who is facing challenges? Have you spent time knowing the juniors who have joined your college virtually? When was the last time you spent time and prayed with a believing student/graduate one on one? This is a must have investment that will reap rich returns not just for you but even for the ones you invest your life in.

## Conduct

How is your thought life? What kind of information are your filling your mind with? How is your behavior when people are around and when people are not? How is your relationship with your family? Where do you draw a line in your relationships with opposite gender? Godly living is known only by your conduct and character.

It is high time for us to evaluate our spiritual disciplines. For too long, we have been waiting for the pandemic to be over and things to become better so that we can invest in others' lives. There is never a better time than 'RIGHT NOW'. Let us become better so that we can impact others to become better. •

**Andrew Lazurus,** HCU graduate (Now in Bangalore)

కవిత



# అక్కడే ఆగి చూడు

చిమ్మ చీకటైనా
చిక్కటి రాత్రైనా
అక్కడే తడిమిచూడు!
భయం పోగొట్టే
దేవుని స్పర్శ దొరుకుతుంది!

అకస్మాత్తుగా వచ్చే తుఫానైనా
నావను ఛిద్రం చేసే ఉప్పెనైనా
ఆశ్రయుని వెనుక దాగిచూడు!
ఆశ్చర్యమైన
ప్రశాంతత దొరుకుతుంది!

ఒంటరి తనపు కష్టమైనా
ఓర్చుకోలేని నష్టమైనా
ఓరిమితో నిలబడిచూడు!
ఓదార్పు నిచ్చే
మధుర స్వరం వినబడుతుంది!

పరిస్థితుల ప్రభావమేదైనా
పరీక్షలలో ఓటములెన్నైనా
ప్రార్థనలో పోరాడిచూడు!
పరిశుద్ధ దూతల
పరిచర్య అర్థమవుతుంది!

నిబ్బరం కోల్పోయే వ్యాధులైనా
నిరీక్షణ కోల్పోయే మరణాలైనా
నీతో ఉన్న దైవ సన్నిధి చూడు!
నిన్ను విడువని ఎడబాయని
దేవుని తోడు అనుభవమవుతుంది!

**గొంగటి మేరి జాయ్,** టీచర్, ఆదోని

# దార్శనికురాలు సుష్మ



9 అక్టోబర్, 1983న దొడ్డారం గ్రామం, ప్రకాశం జిల్లాలో దైవభక్తి కలిగిన పసుబర్తి బాబురావు, విజయమ్మ దంపతులకు ప్రథమ సంతానంగా సుష్మ జన్మించింది. తండ్రి కెనరా బ్యాంకులో పనిచేస్తూ బ్రదరన్ అసెంబ్లీని నడిపించేవారు. తల్లిదండ్రులిరువురూ పిల్లలకు ఎంతో క్రమశిక్షణ, విలువలు, అధ్యాత్మిక అవగాహన, ప్రాథమిక విషయాలు నేర్పించారు. సుష్మకు ఒక సోదరి, సోదరుడు ఉన్నారు. చిన్ననాటి నుండే బొద్దుగా, చూడ చక్కని రూపు కలిగియుండడమే కాక తల్లిదండ్రులకు లోబడడం, పెద్దలను గౌరవించడం, తోబుట్టువులకు మాదిరిగా ఉంటూ తన నడవడికతో కుటుంబానికే వన్నె తెచ్చింది.

తన చిన్నతనంలో తోటి పిల్లలతో ఆడుకునేటప్పుడు, ఒక పిల్లవాడు కిందపడి తలకు గాయమై రక్తం కారుతుంటే, వెంటనే డాక్టరు దగ్గరకు తీసువెళ్ళింది. చిన్ననాటి నుండే జాలి, శ్రద్ధ కలిగిన వ్యక్తి సుష్మ. ఆమె లెక్కలలో దిట్ట. పదవ తరుగతి వరకు క్లాస్ టాపర్. బి.యస్సీ, బి.యడ్ పూర్తి చేసింది. ఎమ్మెస్సీ ఒక సంవత్సరం చదివిన తరువాత కొనసాగించలేదు. సుష్మ ఎన్‌సిసిలో 'సి' సర్టిఫికేట్ పొందింది. మంచి షూటరని అభినందన లభించింది. సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో ఎన్‌సిసి ట్రూప్‌కు సారథ్యం వహించింది. ఇండియన్ ఆర్మీ టెక్నికల్ విభాగంలో సెలక్ట్ అయినప్పటికీ, తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు అందులో చేరలేదు. తరువాత హైదరాబాద్‌లోనూ, మిర్యాలగూడలోనూ టీచర్‌గా పనిచేసింది. ఆమెకు ఏ బాధ్యత ఇచ్చినా నమ్మకంగా, అంకితభావంతో పనిచేసింది. సుష్మ చెస్ బాగా ఆడేది.

**రక్షణ, ఆత్మీయ ఎదుగుదల**

చిన్నతనంలో సంఘంలో శుభ్రం చేయడం, సర్దడం, సండేస్కూల్ తీసుకోవడం వంటి వాటిల్లో పాల్గొంటూ ఎంతో చురుకుగా ఉండేది. ఆమె ఆత్మీయ జీవితం అంత గొప్పగా ఉండడానికి ఆమె తండ్రి పాత్ర ఎంతో ఉంది. ఒంగోల్‌లో చదివేటప్పుడు ఇయు అంతగా తెలియనప్పటికీ బైబిల్ స్టడీస్‌కు క్రమం తప్పకుండా వెళ్ళేది. 1999లో ఒక కాటేజ్ ప్రేయర్ మీటింగ్‌లో యేసు ప్రభువును స్వంత రక్షకునిగా స్వీకరించింది. 2000లో బ్రదరన్ అంసెబ్లీలో బాప్తిస్మం తీసుకుంది. ఈ విధంగా బ్రదరన్ అంసెబ్లీ బోధనలు, ఇయు బోధనలు తన జీవితం మీద గొప్ప ప్రభావం చూపాయి. అలాగే మిర్యాలగూడ డాన్‌బాస్కోలో పనిచేస్తున్నప్పుడు, డా.జాన్సన్, సిస్టర్ లావణ్య గారి కుటుంబం చేత ఆత్మీయంగా పెంచి పోషించబడింది. కోదాడలోని సుజాత రమేష్ అక్క కూడా మంచి కౌన్సిలింగ్ ఇచ్చేవారు.

**సహకారి**

మంచి ప్రార్థనా పరురాలైన సుష్మ, వివాహం విషయంలో



దేవుని చిత్తాన్ని కనుగొని ప్రభాకర్‌ను 19 జూలై 2008న వివాహమాడారు. తనకు వినికిడి సమస్య ఉందని ప్రభాకర్‌తో చెప్పినప్పుడు, సుష్మను వివాహం చేసుకోవడానికి తనకు ఎటువంటి అభ్యంతరం లేదని చెప్పి ఇరువురు దేవుని చిత్తాను సారంగా పరిశుద్ధ వివాహంలో జత చేయబడ్డారు. కృపాకనికరం కలిగిన దేవుడు వారిరువురికి చక్కటి కుమార్తెలు రీనా క్రిస్టినా, రూబీ ఇవాంజిలినాలను సంతానంగా అనుగ్రహించాడు. పిల్లల పట్ల ఎంతో శ్రద్ధ చూపిస్తూ ఆరోగ్యకరమైన వంటలు చేస్తూ, వారి వస్త్రధారణ, కేశాలంకారణ విషయంలో కూడా ఎంతో పట్టింపు కలిగి ఉండేది సుష్మ. వారిని ఎంతో క్రమశిక్షణతో పెంచింది.

ఆమె కుటుంబానికి, పరిచర్యకు సమాన ప్రాధాన్యత ఇచ్చేది. భర్తతో పాటు ప్రయాణం చేయడం, సెలబ్రేషన్స్ చేసుకోవడమంటే ఆమెకు ఎంతో ఇష్టం. భర్త ఇంట్లో లేని సమయంలో తనే పిల్లలతో కలిసి కుటుంబ ప్రార్థన జరిపేది. పిల్లలు ప్రతి రోజు క్వయిట్ టైమ్ చేసుకొనేలా నేర్పించింది. పిల్లలను చూసుకున్నట్లే భర్త పట్ల కూడా ప్రత్యేకమైన శ్రద్ధ కనపరచేది. కుటుంబపరంగానే కాకుండా పరిచర్యలో భర్తకు కూడా సాటియైన సహకారిగా ఉంటూ ఎసైన్‌మెంట్స్ విషయంలో సహాయపడేది. భర్త పరచర్యకు వెళ్ళినప్పుడు, బోధించేటప్పుడు ఎంతో ప్రార్థించేది.

**దార్శనికురాలు**

యుఇయస్ఐ స్టాఫ్‌గా చేరే విషయంలో ప్రభాకర్ కంటే ముందుగా దేవుని చిత్తాన్ని ఎరిగి, ప్రభాకర్ కూడా సరియైన నిర్ణయం తీసుకోవడానికి ఎంతో ప్రార్థించింది. జనవరి 1, 2018న మెదక్ జిల్లా, సంగారెడ్డి బేస్‌గా స్టాఫ్ ఫ్యామిలీగా నియమితులయ్యారు.

పరిచర్య పట్ల ఎంతో దర్శన భారం కలిగిన వ్యక్తి. విద్యార్థుల పరిచర్యలో లక్ష్యాలను ఏర్పచుకునేది. ఉదా: ఒక్కో సం॥ కొన్ని ప్రాంతాలను దేవుని కొరకు గెలవాలనే ప్రణాళిక కలిగియుండి, ఆ సం॥లో ఆ ప్రాంతాలపై ప్రార్థనా పూర్వకంగా, పరిచర్య ప్రారంభించి, అక్కడి నుండి విద్యార్థులను ప్రభువు కోసం గెలిచి నాయకులుగా నిలబెట్టేది. ప్రాముఖ్యంగా, సంగారెడ్డి, జేఎన్‌టీయూ సుల్తాన్‌పూర్, బివిఆర్ఐటి నర్సాపూర్, నారాయణ్‌ఖేడ్, జహీరాబాద్ విద్యార్థినీలను సంపాదించింది, బలపరచింది. అంతే కాకుండా, సరైనా వ్యక్తులను గుర్తించి, వారిని ప్రోత్సహించి బాధ్యతలను అప్పగించేది.

ఏ పరిస్థితులలో కూడా పరిచర్యకు రెండవ ప్రాధాన్యత ఇవ్వలేదు. అనుకూల ఆరోగ్య పరిస్థితులలో సైతం విద్యార్థుల బైబిల్ స్టడీకి, గ్రాడ్యుయేట్లకు అందుబాటులో ఉండడం మానలేదు. ఇయు విద్యార్థినీలను ఎంతో ప్రేమించేది. ప్రతి బైబిల్ స్టడీని కొత్తగా సిద్ధం చేసుకోవాలని చెబుతుండేది. యంపిసి సెల్స్ నిరంతం కొనసాగాలని కోరుతుండేది. మెదక్ జిల్లా లేడి గ్రాడ్యుయేట్స్ నశించిపోయే విద్యార్థుల పట్ల విజన్, భారం కలిగియుండేటట్లు తర్ఫీదు నిచ్చింది. అందరితో సత్‌సంబంధాలు కలిగియుండేది. ప్రేమతో తప్పులను సరిచేసేది. బైబిల్‌లోని దైవభక్తి గల స్త్రీల గురించి బోధించేది.

ఒకప్పుడు మెదక్ జిల్లాలో విద్యార్థినీల పరిచర్య చాలా తక్కువగా ఉండేది. ఆమె చొరవతో జిల్లాలో ప్రభువు కృపను బట్టి విద్యార్థినీల పరిచర్య చాలా అభివృద్ధి చెందింది. ప్రతి ఇజియఫ్‌లో లేడీ గ్రాడ్యుయేట్స్‌ను మెంటర్ చేసింది. వారు ప్రస్తుతం పరిచర్యలో ఇంత చురుకుగా ఉన్నారంటే సుష్మ ప్రోత్సాహమే. వారితో కలిసి ప్రతి హాస్టల్స్‌కి వెళ్లి బైబిల్ స్టడీస్ తీసుకునేది.

సుష్మ మంచి రచయిత్రి, కవి కూడా. ఎంతో అద్భుతమైన, లోతైన అర్థంతో ప్రభువును ఘనపరుస్తూ చక్కని కవితలు రాసింది. అవి ఎంతో మందిని ప్రభావితం చేసాయి. ఆమె రచనలు విద్యార్థి వెలుగులో కూడా ప్రచురించబడ్డాయి. డాక్ట్రిన్స్, డివోషన్స్, పిబియస్ చక్కగా బోధించేది. సిద్ధపాటు లేకుండా బోధించడం కాని, ప్రకటించడం గాని చేసేది కాదు. ప్రతి ఎసైన్‌మెంట్‌కు చక్కటి నోట్స్‌ను తయారు చేసుకునేది.

**జీవన శైలి**

ఆమె జీవన శైలి విధేయతతో కూడుకున్నది. ప్రతిరోజు క్రమం తప్పకుండా ప్రార్థన, క్వయిట్ టైమ్‌లో సమయం గడుపుతూ, తన ప్రార్థనా గుంపుకు సమయం కేటాయించేది. మంచి విశ్వాసురాలు. ఒక రోజు పరిచర్యకు వెళ్ళి తిరిగి వస్తుండగా జోరు వానలో తడిసిపోతే, దేవా! మాకు ఒక కారును దయ చేయమని ప్రార్థించనారంభించింది. దేవుడు ఆమె ప్రార్థన ఆలకించి, ఒక సహోదరి ద్వారా నానో కారును బహుమతిగా ఇవ్వడం జరిగింది.

సుష్మ జీవితం ఎంతో ఆదర్శనీయం. ముఖ్యంగా ఆమె ప్రేమ పలకరింపు ఎంతో మధురంగా ఉండేది. ప్రతి ఒక్కరినీ ప్రేమతో, ఆప్యాయతతో, గౌరవంతో, విధేయతతో పలకరించి మాట్లాడేది. ఒక స్టాఫ్‌గా ఎప్పుడూ తన ప్రత్యేక హోదాలో కనిపించలేదు కానీ ఒక మామూలు గ్రాడ్యుయేటుగా ఇజియఫ్‌లో అందరితో కలిసిపోయేది. ప్రతి కార్యక్రమానికి సమయానికి వెళ్ళుతూ ఏదో ఒక ఆహార పదార్థాన్ని సిద్ధం చేసి తీసుకువెళ్ళేది.

సుష్మ ఆతిథ్యమిచ్చే విధానం ఎంతో సంతోషాన్నిచ్చేది. ఇంటికెళ్లిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకమైన వంటకాలు చేస్తూ ఎంతో మర్యాదగా విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు ప్రేమతో ఆతిథ్యమిచ్చేది. ఎవరిని కలిసినా, ఎక్కడికి వెళ్లినా తన దగ్గర ఉన్న ప్రత్యేకమైన ఆహారమును వారికి ఇచ్చి తన ప్రేమను వ్యక్తపరిచేది. విభిన్న భోజన పదార్థాలను ఇష్టపడేది. అంతే కాకుండా వాటిని తర్వగా నేర్చుకొని తయారు చేసేది. 'ఫ్రూట్ సలాడ్' చేయడంలో పెట్టింది పేరు.

అనారోగ్య పరిస్థితులలో మే 7, 2021న సుష్మ మహిమలోకి పిలువబడింది. ఆమె మంచి భార్య, తల్లి, దేవుని సేవకురాలు. యు.ఇ.యస్.ఐ–టి.యస్‌లో మూడున్నర సం॥రాలు స్టాఫ్‌గా పరిచర్య చేసింది. ఆమె కుటుంబంలోనే కాకుండా, పరిచర్యలోనూ, ఇతరులకు మంచి మాదిరిని వదిలి వెళ్ళింది.

స్టాఫ్ ప్రభాకర్, స్టాఫ్ కో–ఆర్డినేటర్ సుధాకర్, వినోద (సంగారెడ్డి) నుండి పై విషయాలు సేకరించబడినవి



“Is prayer your steering wheel or your spare tire?”
- Corrie ten Boom

# జూలై 2021 ప్రార్థనాంశాలు

**సెంట్రల్ తెలంగాణ**

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. వై. సత్యవేలు
రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్:
హైదరాబాద్– సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
హైదరాబాద్ –సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి–సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్టన్
స్టాఫ్ కో–ఆర్డినేటర్: వికారాబాద్ – బి.రామకృష్ణ

**సైనిక్‌పురి:** సిస్టర్ మాధురి సోదరుడు శామ్యూల్ జాన్సన్, సౌమ్య, శ్రీలేఖలకు కోవిడ్ నెగిటివ్ వచ్చినందుకు, బ్రదర్ డేవిడ్ సోదరికి ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం వచ్చినందుకు స్తుతించండి.

కోవిడ్‌కు గురైన సిస్టర్ హవీలా గ్రేస్ కొరకు, మాధురి సోదరుడు బ్రదర్ శామ్యూల్ జాన్సన్ త్వరగా కోలుకునేటట్లు, హాస్పిటల్‌లో ఉద్యోగం చేస్తున్న సిస్టర్స్ సౌమ్య, శ్రీలేఖ కొరకు, బ్రదర్ శ్రీకాంత్ తండ్రి రక్షణ, సిస్టర్ ప్రీతి సాగర్ పిహెచ్‌డి వర్క్, అందరి ఆత్మీయ ఎదుగుదల, కమిటీల కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** ఇంతవరకు దేవుడు అందరిని కాపాడినందుకు, కోవిడ్‌కు గురైనా వారిని దేవుడు క్షేమంగా ఉంచి, కాపాడినందుకు, క్రమంగా జరుగుతున్న ఆన్‌లైన్ ఇజియఫ్, బిబియస్, ఇబియస్‌లను బట్టి స్తుతించండి.

ఈ కోవిడ్ పరిస్థితుల్లో అందరి భద్రత, విద్యార్థినీల ఆన్‌లైన్ బైబిల్ స్టడీ, కొత్త విద్యార్థుల కాంటాక్ట్స్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, బ్రదర్ అనిల్ కుటుంబం కోవిడ్ నుండి పూర్తిగా కోలుకునేటట్లు, తల్లిని కోల్పోయిన బ్రదర్ సూసన్ కార్తిక్ కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించండి.

**కూకట్‌పల్లి::** ఇంతవరకు ఇయు మరియు ఇజియఫ్ సభ్యులందరిని దేవుడు కాపాడినందుకు, క్రమంగా జరుగుతున్న బిబియస్, ఇజియఫ్‌లను బట్టి, క్రమంగా పరిచర్యకు ఇవ్వగలుగు తున్నందుకు, కోవిడ్ పరిస్థితులలో ప్రతి శుక్రవారం రాత్రి 9:30 ని॥ల నుండి జిల్లా ప్రార్థన సమావేశాన్ని కలిగియున్నందుకు, జరిగిన ఇయు, ఇజియఫ్ కంబైన్డ్ గ్యాదరింగ్, హాజరైన 50 మంది విద్యార్థులను బట్టి స్తుతించండి.

ఇయు, ఇజియఫ్ సభ్యులందరి భద్రత, జరగనున్న పరిచర్య, విద్యార్థులు ఆత్మీయంగా ఎదుగుతూ క్రమమైన మౌనధ్యాన సమయాన్ని కలిగియుండేటట్లు, ఇతర విశ్వాసం నుంచి వచ్చిన వారు బైబిల్‌స్టడీస్‌కు హాజరవ్వడానికి ఇబ్బందులు తొలుగునట్లు, కరోనా మూడవ వేవ్ ముప్పు నుండి కాపుదల, అవివాహిత మరియు నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**వికారాబాద్:** స్టాఫ్ కో–ఆర్డినేటర్ బ్రదర్ రామకృష్ణకు వికారాబాద్‌లో బేస్ ఇచ్చిన విధానాన్ని బట్టి, ఈ కోవిడ్ సమయంలో జోన్‌లో ఉన్న అందరికి మంచి ఆరోగ్యం దయచేసిన విధానాన్ని బట్టి స్తుతించండి.

బ్రదర్ అరుణ్ తల్లిదండ్రుల రక్షణ, ఇయు మరియు ఇజియఫ్ సభ్యులు పరిచర్యలో చొరవ తీసుకునేటట్లు ప్రార్థించండి.

**జీడిమెట్ల:** 6 కుటుంబాలు కోవిడ్ నుండి పూర్తిగా కోలుకున్నందుకు, విద్యార్థుల బైబిల్ స్టడీస్ తిరిగి ప్రారంభమైనందుకు స్తుతించండి.

క్రమమైన, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, కోవిడ్ నుంచి కోలుకున్నవారి కొరకు, ప్రస్తుత పరిస్థితుల్లో అందరి భద్రత కొరకు ప్రార్థించండి.

**సికింద్రాబాద్:** విద్యార్థులు జిఐఓఇ 3,5 సెమిస్టర్ ఫలితాల్ని బట్టి, కోవిడ్ నుండి కోలుకున్నవారిని బట్టి, కాన్ఫరెన్స్ కాల్స్ ద్వారా క్రమంగా ప్రేయర్ సెల్స్ జరుగుతున్నందుకు స్తుతించండి.

విద్యార్థినీ విద్యార్థులకు బైబిల్ స్టడీస్ అర్థవంతంగా, క్రమంగా జరుగునట్లు, ఈ జోన్‌లో కోవిడ్ కేసులు ఎక్కువగా ఉన్నవి కావున అందరి కాపుదల కొరకు, కోవిడ్ గురైన గ్రాడ్యుయేట్స్, స్టాఫ్ అందరు త్వరగా కోలుకునేటట్లు ప్రార్థించండి.

**సనత్‌నగర్:** ఇంతవరకు ఇయు, ఇజియఫ్ సభ్యులందరికి దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, సంతానం కోసం చూస్తున్న కుటుంబాల కొరకు ప్రార్థించండి.

**నాచారం:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని కృప, కాపుదలను బట్టి స్తుతించండి.

సిస్టర్ శ్యామల అమర్ సుఖప్రసవం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ అవసరాలు మరియు వారి భవిష్యత్తు, విద్యార్థినీల పరిచర్య, స్థానిక విద్యార్థుల కొరకు ప్రార్థించండి.

**బోయన్‌పల్లి:** కోవిడ్ నుండి కోలుకున్న బ్రదర్ ఎలీషా, సిస్టర్ సౌజన్య, బ్రదర్ బాబీ, సిస్టర్స్ ఎలీనా, శిరీషా రాజేష్‌ను బట్టి, బ్రదర్ దివాకర్ రెడ్డి గారి కుమార్తె మెర్సీకి దేవుడనుగ్రహించిన బాబును బట్టి స్తుతించండి.

కోవిడ్ నుండి కోలుకున్న బ్రదర్స్ ఎలీషా, బాబీ, సిస్టర్స్ సౌజన్య, ఎలీనా, శిరీషా రాజేష్‌ల పూర్తి ఆరోగ్యం, బ్రదర్ ఎల్లస్వామి నూతన ఉద్యోగ ప్రయత్నం, ఉద్యోగం కోసం చూస్తున్న సిస్టర్ శారా రమణయ్య కొరకు ప్రార్థించండి.

**ఎయు జోన్:** బ్రదర్ రమేష్ వివాహాన్ని బట్టి, ఇజియఫ్, బిబియస్‌లు క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

వేలడిక్టరీ, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**ఉప్పల్:** క్రమంగా ఇజియఫ్ బైబిల్ స్టడీస్ జరుగు తున్నందుకు స్తుతించండి.

విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్‌ల అర్థవంతమైన ప్రార్థనా జీవితం, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**నార్త్ తెలంగాణ**

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:**
**ఆదిలాబాద్ - సహో.లూథర్ కింగ్**
**కరీంనగర్ - సహో.డి.రాము**
**స్టాఫ్:**
**కరీంనగర్ - సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత**
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ :ఆదిలాబాద్ - సహో. సి.రఘుపతి**
**స్టాఫ్ కో-ఆర్డినేటర్ : మంచిర్యాల - సహో. కె.కిరణ్ కుమార్**

**మెట్‌పల్లి:** ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, కోవిడ్ నుండి బ్రదర్ పవన్ కుటుంబం, డా॥ కిరణ్, సిస్టర్ నిస్సీలను, బ్రదర్స్ వివేక్, అరుణ్ కుటుంబం, నగేష్ కుటుంబాలను దేవుడు కాపాడినందుకు స్తుతించండి.

ఇజియఫ్ మరియు బిబియస్‌లు క్రమంగా జరుగునట్లు, డా.పీటర్ గారు, సిస్టర్ ప్రభావతి గారు మరియు బ్రదర్ వివేక్ గారి తల్లి గారు ప్రభువులో నిద్రించారు. వారి కుటుంబాల ఆదరణ, నూతన ఇయు, ఇజియఫ్ కమిటీల కొరకు ప్రార్థించండి.

**కాటారం:** క్రమంగా జరుగుతున్న ప్రాతఃకాల ప్రార్థనలు, బిబియస్, ఇజియఫ్, యంపిసిలను బట్టి స్తుతించండి.

సిస్టర్ జ్యోతి మరియు కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కొరకు, బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగునట్లు, అందరి ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**జగిత్యాల:** క్రమంగా కొనసాగుతున్న ఇయు, ఇజియఫ్ సహవాసం, నూతన కమిటీ ఏర్పాటును బట్టి స్తుతించండి.

అగ్రికల్చర్ విద్యార్థుల పరీక్షలు, అన్‌రీచ్డ్ ప్లేస్ ధర్మపురి కొరకు, సిస్టర్ లిడియాకు హెర్నియా నుంచి, బ్రదర్ నవీన్ స్పాండిలైటిస్ నుండి స్వస్థత కొరకు ప్రార్థించండి.

**సిరిసిల్ల:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని కృప, కాపుదలను బట్టి స్తుతించండి.

విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ అందరి ఆరోగ్యం, కోవిడ్ నుండి పూర్తి స్వస్థత కొరకు ప్రార్థించండి.

**జేఎన్‌టీయూ కొండగట్టు:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు అందరికి దేవుని కృప, కాపుదలను బట్టి స్తుతించండి.

విద్యార్థులందరికీ సువార్త ప్రకటన, కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం కొరకు ప్రార్థించండి.

**కరీంనగర్:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని కృప, కాపుదలను బట్టి, హుస్నాబాద్‌లో పరిచర్యకు దేవుడు ద్వారాలను తెరిచినందుకు స్తుతించండి.

హుస్నాబాద్ కమిటీ ఏర్పాటు మరియు ఇజియఫ్ ఆరంభం, కరీంనగర్ ఇబియస్ పునఃప్రారంభం, విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్స్ బైబిల్ స్టడీస్‌లో క్రమంగా పాల్గొనేటట్లు, నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్, అందరికి మంచి ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**జేఎన్‌టీయూఎం:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని కృప, కాపుదలను, మిడ్ ఎగ్జామ్స్, జరిగిన యల్‌టిని బట్టి, బ్రదర్ అరవిందస్వామి ఆరోగ్యం కోలుకుంటున్నందుకు, క్రమంగా జరుగుతున్న బిబియస్, సహవాసాన్ని బట్టి స్తుతించండి.

ఔట్‌గోయింగ్ విద్యార్థులు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, విషం తాగిన బ్రదర్ అరవిందస్వామి పెద్దనాన్న కొరకు, సిస్టర్ శోభ కుటుంబంలో శాంతి, సమాధాన కొరకు ప్రార్థించండి.

**ఐఐటి బాసర:** నూతన కమిటీ ఏర్పాటును బట్టి, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, నిజామాబాద్ గ్రాడ్యుయేట్స్ మరియు స్టాఫ్ పరిచర్యలో పూర్తిగా సహకరిస్తున్నందుకు స్తుతించండి.

పరిచర్య ఫలభరితంగా జరుగునట్లు, యంపిసి, బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగునట్లు, ఔట్‌గోయింగ్ విద్యార్థుల పరీక్షలు, క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ మరియు విద్యార్థుల భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**ఈస్ట్ తెలంగాణ**

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో.వేణు**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:**
**ఖమ్మం - సహో.దయాకర్**
**వరంగల్ - సహో.యం.అనీల్**
**స్టాఫ్:**
**వరంగల్ - సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి**
**స్టాఫ్ కో-ఆర్డినేటర్: ఖమ్మం - సహో.పి.నాగేశ్వరరావు**

**వరంగల్:** నూతనంగా వచ్చిన స్టాఫ్ బ్రదర్ సందీప్ కుటుంబం, అందరికి దేవుని కాపుదల, భద్రతను బట్టి, స్తుతించండి.

సిస్టర్ ప్రశాంతి వేణు, ఆమె తండ్రి శివనాగరాజు గారు కోవిడ్‌కు గురైనందున వారి కాపుదల మరియు వారి చిన్న పిల్లలిద్దరి కాపుదల, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, బ్రదర్ శివకుమార్ సోదరి రాజమ్మ ఆపరేషన్, జరగనున్న డిటీ, యల్‌టి క్యాంప్‌లు, విద్యార్థుల పరీక్షలు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, నూతన కమిటీ, నూతన ఇబియస్ సెల్స్ ఆరంభం కొరకు ప్రార్థించండి.

**ఖమ్మం:** అందరికి దేవుని కాపుదల, నమ్మకత్వాన్ని బట్టి స్తుతించండి.

ఇయు, ఇజియఫ్‌లు క్రమంగా జరుగునట్లు, సభ్యులందరు ఆత్మీయంగా ఎదుగునట్లు, ఈ కోవిడ్ పరిస్థితుల్లో అందరి కాపుదల, విద్యార్థుల చదువులు మరియు భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**వెస్ట్ తెలంగాణ**

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నిజామాబాద్ - సహో. జి. మహారాజ్**
**మెదక్ - సహో. పి. నరేందర్**
**స్టాఫ్:**
**సంగారెడ్డి - సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష**
**కామారెడ్డి-సహో.సి.సిహెచ్.నాగరాజ్**

**సంగారెడ్డి:** బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగుతున్నందుకు, సిస్టర్ హేమ, బ్రదర్స్ నరేంద్ర, రవికిరణ్, స్టాఫ్ బ్రదర్ ప్రభాకర్, రీనా కోవిడ్ నుండి పూర్తిగా కోలుకున్నందుకు స్తుతించండి.

క్రమంగా బైబిల్ స్టడీస్ జరుగునట్లు, స్టాఫ్ బ్రదర్ ప్రభాకర్ కుటుంబ ఆదరణ, సిస్టర్ ప్రభావతి ఉద్యోగం మారునట్లు, కిడ్నీలో రాళ్ళతో బాధపడుతున్న బ్రదర్ రవి కిరణ్ కొరకు ప్రార్థించండి.

**జహీరాబాద్:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని కృప, కాపుదల, బ్రదర్ స్వరాజ్ కుటుంబం కోవిడ్ నుండి కోలుకున్నందుకు, ప్రతిరోజు ప్రార్థన ప్రారంభం, యాక్సిడెంట్ నుండి బ్రదర్ ప్రభుకుమార్‌ను దేవుడు కాపాడినందుకు, బ్రదర్ సుందర్ జహీరాబాద్‌కు తిరిగి వచ్చినందుకు, ఈ సం॥ ఇయు, ఇజియఫ్ అఫిలియేషన్‌కు అప్లై చేయుచుండగా, పరిచర్యలో పాల్గొంటున్న బ్రదర్ రోశయ్యను బట్టి స్తుతించండి.

ఈ కోవిడ్ పరిస్థితుల్లో దేవుని భద్రత, నూతన ఇయు, ఇజియఫ్ కమిటీల ఏర్పాటు, అనారోగ్యంతో ఉన్న వారికి స్వస్థత, పరీక్షలకు సిద్ధపడుతున్న వారి కొరకు, ఆర్థిక అవసరాలలో ఉన్నవారి కొరకు ప్రార్థించండి.

**నిజామాబాద్ జోన్-2:** కోవిడ్ నుండి కోలుకున్న బ్రదర్స్ జాన్ సుకుమార్, సాయికుమార్, సొలొమోన్, దేవదానం కుటుంబాలను బట్టి స్తుతించండి.

విద్యార్థినీ విద్యార్థులకు బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగునట్లు, నూతన ఇయు, ఇజియఫ్ కమిటీల ఏర్పాటు కొరకు ప్రార్థించండి.

**బాన్స్‌వాడ:** నూతన ఇజియఫ్ కమిటీ ఏర్పడినందుకు, బ్రదర్ యష్పాల్

తన విశ్వాసాన్ని వెల్లడిపరచినందుకు, బ్రదర్ రమేష్ వివాహాన్ని బట్టి స్తుతించండి.

నూతన గ్రాడ్యుయేట్స్ పరిచయాలు, బ్రదర్స్ నాగేశ్వరరావు, పండరి, యష్పాల్, ఆనందం, చంద్రయ్యల భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణ**

**రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న**
**డిస్ట్రిక్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. సి. హెచ్. రాబర్ట్**
**మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి**
**స్టాఫ్:**
**కోదాడ – సహో. సి. హెచ్. ప్రభాకర్**
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: మహబూబ్‌నగర్ – సహో. రాజ్ కుమార్**
**స్టాఫ్ కో–ఆర్డినేటర్: నల్గొండ – సహో. సుధాకర్**

**షాద్‌నగర్:** యల్‌టి క్యాంప్‌కు హాజరైన ఐదుగురిని బట్టి స్తుతించండి.

బిబియస్, యంపిసి, ఇజియఫ్‌లు క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**మహబూబ్‌నగర్:** క్రమంగా ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ జరుగుతున్నందుకు, బ్రదర్ కిరణ్ కుమార్ కుటుంబం, బ్రదర్స్ ప్రవీణ్, వినయ్‌లు కోవిడ్ నుండి పూర్తిగా కోలుకున్నందుకు స్తుతించండి.

గ్రాడ్యుయేట్స్, స్టూడెంట్స్ ప్రభువులో ఎదుగునట్లు, సిస్టర్ ప్రవల్లిక ప్రతాప్ సుఖప్రసవం కొరకు ప్రార్థించండి.

**ఉప్పల్:** క్రమంగా ఇజియఫ్, బైబిల్ స్టడీస్ జరుగు తున్నందుకు స్తుతించండి.

విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్‌ల అర్థవంతమైన ప్రార్థనా జీవితం, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**జడ్చర్ల:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని భద్రత, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందకు, విద్యార్థినీల బిబియస్‌ను, క్రమంగా కానుకలు పంపగలుగుతున్నందుకు స్తుతించండి.

సిస్టర్స్ ఉమా గ్రేస్, గీతికల ఉద్యోగ బదిలీ, విదార్థుల చదువులు, ఆత్మీయ ఎదుగుదల, కుటుంబ సభ్యుల కాపుదల, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు కొరకు ప్రార్థించండి

## Premier Institutes

1. Praise God for regular bible studies at IIT Hyderabad and other university (Urdu University, BITS) students are attending the IIT bible study and had a special topic on studying the bible during the last week.
2. Praise God that we have a weekly time of fellowship for IICT research scholars.
3. Pray that we may have a University Engagement program to have a dialogue with non-Christian students about issues on the campuses and students.
4. Pray for good ministry at IIT Hyderabad, exclusive BBS and EBS at Urdu university, BITS, EFLU, NALSAR.
5. Pray for the comfort of Sis. Mary's family as she lost her mother to Covid-19. She is a research scholar at IICT-Habsiguda. Pray for the future of Bro. Kiran, Sis. Kezia who are also research scholars.

## Urban Students Department

1. Praise God for the regular bible studies at Kompally and Tarnaka.
2. Praise God that we could start Teens weekly bible study for RR District and it's being conducted regularly every Sunday/Monday at 6 pm over zoom with 15-20 students.
3. Praise God that we had a special gathering on the topic, "God, the grand designer of our lives" with Mr. Benny Prasad, Bangalore on 30th May.
4. Pray that the Justification and Assurance series which we run for the month of June may be a blessing. Uphold the special meeting with a guest speaker to be conducted in the last week of June.

## Neighbors

1. Praise God for the Neighbors' envisioning program that happened in the various zones.
2. Pray that Neighbors Interested Groups (NIGs) may start across the state wherever there is scope.
3. Kindly pray as we have planned a pre-evangelistic series for the Urdu university students as a part of university engagement. We are planning this program for Urdu university in the last week of June or 1st week of July.
4. Pray for monthly comparative study forum of Bible and Quran for interested graduates and students.
5. Pray for interfaith sharing program scheduled in a couple of weeks or after two months from the start of university engagement.

## FIS: International Students

1. Praise God for the meetings with the students every week.
2. Pray that God may open doors to break new grounds.
3. Pray that we may have a refresher program for international students.
4. Pray that students who have gone to their countries should have proper fellowship and settlement in life.
5. Pray for the monthly meet of likeminded people who work among international students in India.



### ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి

**ఆగష్టు నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు జూలై 15వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు** editorvv2018@gmail.com **కు పంపించగలరు.**



# దేవుని బట్ట ధైర్యం తెచ్చుకో ...

– యన్.సిహెచ్.వి.కృష్ణమాచార్యులు

గోపాల్ విపరీతంగా దగ్గుతూ ఉన్నాడు. తన భార్య కవితతో "వెంటనే నువ్వు పిల్లన్ని తీసుకొని మీ అన్నయ్య వాళ్లంటికి వెళ్లు. ఈ చైన్ బ్రేక్ చేయాలి... ఈ చిన్న ఇంట్లో మనం సేఫ్‌గా ఐసోలేషన్ పాటించలేం... నేను, మా అమ్మ ఉంటాం" అన్నాడు. భర్త మాట విని కవిత వాళ్ళ అన్నయ్య వాళ్ళింటికి వెళ్లింది. వెళ్ళిన వెంటనే కవితకు జ్వరం, నీరసం వస్తే, ఆమెకు కూడా కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణయ్యింది. గోపాల్ ఇంకా క్రుంగిపోయాడు. సిటీ పొలిమేరలలో ఉన్న ఇండస్ట్రియల్ ఏరియాకి దగ్గరగా ఉంటే, తన ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని గత నెలలోనే ఈ ప్రదేశానికి కొత్తగా వచ్చాడు. ఇంకా పరిచయాలు, స్నేహాలు ఏమి అభివృద్ధి కాలేదు. ఇంతలోనే ఈ కరోనా మహమ్మారి ఈ కుటుంబాన్ని టచ్ చేసింది. ఈ పరిస్థితులలో మాట ద్వారా కానీ, మందులు తెచ్చి పెట్టేవారు కానీ ఎవరూ లేరు. అసలే వాళ్ళమ్మకు ఆస్తమా ఉంది. తన గురించి కూడా ఎంతో బెంగ. గతంలో 15 సం॥రాలుగా తాను ఉన్న ఏరియాలో, చర్చ్‌లో ఉండే అన్నలకు ఫోన్ చేస్తే వారు డాక్టర్ వాట్సాప్ కన్సల్టేషన్ ఏర్పాటు చేశారు. ఇంటి ఓనర్స్, ఇతర టెనెంట్స్ "... మీరు ఎప్పుడూ తలుపులు, కిటికీలు మూసేయండి... ఇది గాలి ద్వారా కూడా వస్తుంది..." అని చెబుతున్నారు తప్ప, సహాయం చేయట్లేదు. ఎంతో లేవలేని పరిస్థితి ఉన్నప్పటికీ, ఎలానో మందులు తెప్పించుకొని వాడుతున్నాడు.

దగ్గు, నీరసం ఇంకా పెరుగుతున్నాయి. రెండు రోజుల కొకసారి డాక్టర్ వాట్సాప్ కన్సల్టేషన్ కొనసాగుతుంది.

కన్సల్టేషన్ చేసిన ప్రతి సారి 500 రూపాయలు గూగుల్ పే చేయాలి. డాక్టర్ గారు కూడా తాను చెప్పిన సరియైన మెడిసిన్, ఖచ్చితమైన డోస్ వాడలేదని కోపపడ్డారు. పాపం, తన పరిస్తితి డాక్టర్ గారికి తెలియదు కదా!. నిర్లక్ష్యం చేస్తున్నానేమోనని అని ఆయన అలా అన్నారు. వాస్తవానికి ఇప్పటికి తన దగ్గర డబ్బులు లేవు.

గోపాల్ 15 సం॥రాల క్రితం, హైందవ నేపధ్యం నుంచి యేసుక్రీస్తు ప్రభువును నమ్ముకొన్నాడు. తన చిన్నతనంలోనే తండ్రి మరణించారు. అమ్మ, తమ్ముడు, చెల్లి వాళ్ళు ఇంకా యేసు ప్రభువుని నమ్మలేదు. తమ్ముడు, చెల్లి వివాహాల తర్వాత, వేరే చోట సెటిలయ్యారు. వాళ్ళ అమ్మగారిని తనే చూసుకుంటున్నాడు. తన బంధువులందరూ, తను క్రైస్తవుడైన దానిని బట్టి, అవహేళన చేశారు కానీ ఎవ్వరూ తనకు కెరీర్‌లో గాని, మరో విధంగా కానీ సహాయం చేయలేదు. తాను ఆర్థికంగా బాగా వృద్ధి చెందలేదని, వాళ్ళ అమ్మగారి మనసులో ఉంది. కానీ తన సాక్ష్యం, ప్రార్థన, ప్రేమను బట్టి, అమ్మ గారు ఈ మధ్యే కొద్దిగా దేవుని గురించి వినటానికి ఆసక్తి చూపిస్తున్నారు. కానీ ఇప్పుడు కరోనాని బట్టి ఆమె దేవునికి దూరం అవుతుందేమోనని గోపాల్‌కు ఇంకా భయంగా, బాధగా ఉంది! .

ఇంతలో వాట్సాప్ మెసేజ్. సహో ××× దేవుని మహిమలోకి చేర్చబడ్డారు... దయచేసి ప్రార్థించండి...." తనకు ఎంతో ఇష్టమైన అన్న, గతంలో తనను కౌన్సిల్ చేసి ప్రభువులో బలపరిచిన అన్న, ఎక్కువ వయసు కూడా కాదు, కరోనాతో మరణించారు. ఇది గోపాల్‌కు చెప్పశక్యం గాని బాధ, భయం కలిగించాయి. ఇలా... అన్నీ విషయాల్లో... ఒకేసారి మనసులో యుద్ధాలు అవుతున్నాయి.. ప్రార్థించాలని ఎంత ఆశ ఉన్న, శారీరక నీరసం... భయాలు... ఆటంకమవుతున్నాయి. అలా నిట్టూర్పులతోనే ధైర్యం చేసుకొని తనను కనికరించమని, విడిపించమని ప్రార్థించాడు.

ఇంతలో పాత చర్చ్ కాపరి గారి నుంచి ఫోన్ వచ్చింది. "ఏం గోపాల్... ఒంటరిగా ఉంటునట్టున్నారు... ఇటు వచ్చేస్తావా మరి?.... మాకు దగ్గర్లో ఉంటే నీకు, మాకు ధైర్యంగా ఉంటుంది ...ఒక సారి సీటీ స్కాన్ తీయిస్తే... మందులు కూడా మార్చొచ్చు ..." దానికి బదులుగా "మరి అక్కడకొస్తే ఎక్కడుండాలి అంకుల్..." ఇంతలోనే ఆ కాన్ఫరెన్స్ కాల్‌లోనే ఉన్న విజయ్ "మా ఇంట్లో ఉండండి గోపాల్... పైన రెండు రూమ్స్ ఖాళీగానే ఉన్నాయి. మీరు, అమ్మ ఇద్దరు ఉండొచ్చు..." అన్నాడు. పాస్టర్ అంకుల్ కూడా ఖర్చులకని కొంత డబ్బులు గూగుల్ పే చేస్తానని చెప్పారు. అలా ఆ సంభాషణలో చివరికి గోపాల్ అక్కడికి రావడానికి ఒప్పుకొన్నాడు. ఆ మాటలు అతనికి చాలా ఆదరణ కలిగించాయి. కానీ కొద్ది సేపటికి ఆలోచించి, ఆగి మరలా విజయ్‌కి కాల్ చేశాడు..." బ్రదర్, ఇది కరోనా... చాలా ప్రమాదం... మీ ఇంట్లో కూడా చిన్న పిల్లలు ఉన్నారు... ఒకసారి ఆలోచించండి. నేను మీ దగ్గర ఉండడం సమంజసం కాదు...". దానికి విజయ్ "లేదు, బ్రదర్... నాకు ఒక అన్నో, తమ్ముడో ఉంటే ఇలా వదిలేస్తానా?... మాకు పర్లేదు. మీరు త్వరగా ఇక్కడికి వచ్చి త్వరగా బాగావ్వాలని ప్రార్థిస్తున్నాం" అన్నాడు.

నిజానికి గోపాల్ ఇలాంటి సహాయాన్నే, చాలా పెద్ద ఇల్లు, ఆస్తి ఉన్న తన మేనమామని అడిగాడు. ఆయన మళ్ళీ కాల్ చేస్తానని చెప్పి, తర్వాత వద్దన్నాడు. దేవుని బిడ్డల ఈ ప్రేమను తను ఊహించలేదు. సీటీ స్కాన్ తీయించుకొని, డాక్టర్ వాట్సాప్ కన్సల్టేషన్ తీసుకొని విజయ్ వాళ్ళింటికి వచ్చాడు. కాబ్/ఆటో వారు కరోనా అని చెబితే, ట్రావెల్‌కు ఒప్పుకోలేదు. కాబట్టి, మెడికల్ అంబులెన్స్‌లో ఎక్కువ డబ్బులు కట్టి రావాల్సి వచ్చింది. డాక్టర్ గారు "చాలా జాగ్రత్తగా ఉండాలి. ఆక్సిజన్ చెక్ చేసుకుంటుండాలి" అని చెప్పి, ఇంకా కొన్ని మందులు సూచించారు. విపరీతమైన దగ్గు, నీరసం ఇంకా ఉన్నాయి. కానీ, వాతావరణం మారిన వెంటనే, ఎంతో నిరీక్షణ వచ్చినట్టయింది. విజయ్, సౌజన్య ఇద్దరూ సమయానికి మంచి ఆహారాన్ని అందిస్తూ, తగు జాగ్రత్తలతో రెండు మీటర్ల దూరం పాటిస్తూ, గోపాల్ పట్ల శ్రద్ధ తీసుకున్నారు. చర్చ్‌లో ఉన్న కొన్ని కుటుంబాలు కూడా, విజయ్ వాళ్ళింటికి గోపాల్ కోసం ఆహారం పంపించారు.

ఈ విషయాలు తెలుసుకొన్న కవిత కూడా ఆనందించి త్వరగా బాగాయింది. రెండు వారాల్లో గోపాల్ దగ్గు, నీరసం తగ్గాయి. తర్వాత నెగెటివ్ రిపోర్ట్ కూడా వచ్చింది. స్వంత వారు, ఇతర బంధువులు కూడా చూపించని ప్రేమ, దేవుడు తన బిడ్డల ద్వారా చూపించాడు. ఇవన్నీ గమనిస్తున్న వాళ్ళ అమ్మ గారికి కూడా దేవుని ప్రేమ అర్థమయ్యి బైబిల్ చదువుతూ, పాటలు పాడుకుంటూ దేవునికి మరింత దగ్గరయ్యారు. సంఘం, స్నేహితులు అందరూ దేవుని కృప, సమయోచితమైన సహాయాన్ని బట్టి దేవుని స్తుతించారు.

బైబిల్లో దావీదుకి గొప్ప సమస్య వచ్చింది. "దావీదు మిక్కిలి దుఃఖపడెను. మరియు తమ తమ కుమారులను బట్టియు కుమార్తెలను బట్టియు జనులకందరికీ ప్రాణము విసికినందున రాళ్లు రువ్వి దావీదును చంపుదము రండని వారు చెప్పు కొనగా దావీదు తన దేవుడైన యెహోవాను బట్టి ధైర్యము తెచ్చుకొనెను'' (1 సమూ 30:6). విశ్వాసులమైన మనం దేవుణ్ణి బట్టి ధైర్యం, నిరీక్షణ కలిగియుండాలి. దేవుడు తన చిత్తానుసారంగా, ఊహించని విధంగా సహాయం చేయగల సమర్థుడు. అలాగే మనం ఈ కరోనా క్రైసిస్‌లో భయపడకుండా, తగు జాగ్రత్తతో మనం చేయగల సహాయం వెనకంజ వేయకుండా చేయాలి. అప్పుడు దేవుని ప్రేమను అనుభవిస్తాం, పంచిపెడతాం. •

**యన్.సి.హెచ్.వి.కృష్ణమాచార్యులు,** బిఎస్ఎన్ఎల్‌లో జూనియర్ టెలికాం ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు మరియు మల్కాజ్‌గిరి జోన్ గ్రాడ్యుయేట్‌గా ఉంటున్నారు

# ప్రభువు కోసం పరుగు

# ఎరిక్ లిడెల్

(1902-1945)

– రూత్ వినయ్



2021, టోక్యో నగరం ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వబోతుంది. కరోనా వైపరీత్యాన్ని ఎదిరించి విశ్వ వ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సాహాలతో ఈ క్రీడా సంబరాన్ని జరుపుకోనున్నారు. ఒలింపిక్స్ అనగానే ప్రతి క్రైస్తవుని మదిలో స్ఫురించే మొదటి వ్యక్తి ఎరిక్ లిడెల్. ఎరిక్ లిడెల్ విశ్వాస పరీక్షను నెగ్గి అలనాటి రేస్‌లో బంగారు పతకాన్ని గెలుచుకొని దేవుని శక్తిని ప్రపంచానికి తెలియజేసాడు.

1924 ఒలింపిక్స్ చాంపియన్ 'ఎరిక్ లిడెల్' జీవిత ఆధారంగా 'ఛారియట్స్ ఆఫ్ ఫైర్' అనే చిత్రాన్ని 1981లో నిర్మించారు. ఆ చిత్రానికి నాలుగు అకాడమీ అవార్డులు లభించడమే కాకుండా ఆ ఏడాది ఉత్తమ చిత్రంగా ఎంపికయ్యింది. పారిస్‌లో జరిగిన ఒలింపిక్ గేమ్స్‌లో జరిగిన కొన్ని సంఘటనలను ఇతివృత్తంగా చేసికొని ఆ చిత్రాన్ని నిర్మించారు.

## ఛారియట్స్ ఆఫ్ ఫైర్

స్కాట్లాండ్‌కు చెందిన ఎరిక్ లిడెల్, ఇంగ్లాండ్‌కు చెందిన హెరాల్డ్ అబ్రహాంలు ఆనాటి యునైటెడ్ కింగ్డమ్‌కు చెందిన మేటి అథ్లెట్లు. ఎరిక్ హెరాల్డ్‌ను ఒలంపిక్స్ 100 మీ. రేస్‌లో ఓడించడమే లక్ష్యంగా ప్రత్యేకంగా ఒక కోచ్‌ని నియమించుకొని దాని కొరకు సిద్ధమయ్యాడు. వారిరువురు ఒలింపిక్స్ టీంలో భాగంగా పారిస్ చేరుకున్నారు. కాని 100 మీ. రేస్ ఆదివారం నాడు జరుగుతుందని తెలుసుకున్న ఎరిక్ ఆ ఈవెంట్‌లో పాల్గొనడానికి నిరాకరించాడు. ప్రెస్బిటేరియన్‌కు చెందిన వ్యక్తిగా అతడు సబ్బాతు దినాన్ని ఎంతో భయభక్తులతో ఆచరిస్తాడు. అతని టీంమేట్ పాల్గొనలేక పోయిన 400 మీ. రేస్‌లో పాల్గొనే అవకాశం అతనికి ఇచ్చారు. కాని అది అతని ఫేవరేట్ రేస్ కాదు. చివరకు హెరాల్డ్ అబ్రహాం 100 మీ., ఎరిక్ లిడెల్ 400 మీ. రేస్‌లో పాల్గొని వరల్డ్ రికార్డ్ టైమింగ్‌తో విజయం సాధిస్తారు. ఎరిక్‌కు 200 మీ. రేస్‌లో కాంస్య పతకం కూడా లభించింది. ఆ విజయం తరువాత ఎరిక్ ఇలా అన్నాడు "400 మీ. నా విజయం వెనుక అసలు రహస్యం ఏమిటంటే మొదటి 200 మీ. నాకు సాధ్యమైనంత వేగంగా నేను పరుగెత్తాను. మిగతా 200 మీ. దేవుని సహాయంతో ఇంకా వేగంగా పరుగెత్త గలిగాను". ఆ గేమ్స్ తరువాత హెరాల్డ్ అబ్రహాం ఇంగ్లండ్‌లో ఒక స్పోర్ట్స్ కామెంటేటర్‌గా, అమెచ్యూర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్‌గా వివిధ పదవులలో పనిచేసి 1978లో మరణించాడు. ఎరిక్ లిడెల్ మాత్రం ఆ గేమ్స్ ముగిసిన వెంటనే చైనా దేశానికి వెళ్ళినట్లు, రెండవ ప్రపంచ యుద్ధం చివరలో ఒక యుద్ధ శిబిరంలో మరణించినట్లు, అతని మరణానికి స్కాట్లాండ్ దేశస్థులంతా సంతాప దినాలు

ప్రకటించబడినట్లుగా ఆ చిత్రాన్ని చిత్రీకరించారు. ఒలింపిక్స్ తరువాత ఎరిక్ జీవితం ఎంతో ఆసక్తికరంగా జరిగింది. అతడు తన తుదిశ్వాస వరకు దేవుని కొరకు జీవించాడు.

### ఎరిక్ బాల్యం మరియు విద్యాభ్యాసం

ఎరిక్ లిడెల్ 1902లో చైనాలోని నేటి బీజింగ్‌కు 50 మైళ్ళ దూరంలో టియాన్జిన్ (Tianjin) అనే ప్రదేశంలో జన్మించాడు. అతని తల్లిదండ్రులు ప్రెస్బెటేరియన్ సంఘానికి చెందిన మిషనరీలు. అతడు జన్మించిన తరువాత వారు సియావోచంగ్ (Siaochang) అనే ప్రాంతానికి వెళ్లారు. 6 ఏళ్ల ప్రాయంలో ఎరిక్‌ను యునైటెడ్ కింగ్డమ్‌లోని పాఠశాలలో చేర్చారు. అతనికి చిన్నతనం నుండి ఆటలంటే ఎంతో మక్కువ. రగ్బీ, రన్నింగ్ రేస్‌లలో ఎంతో ప్రసిద్ధి చెందిన క్రీడాకారునిగా ఎదిగాడు. 1924 ఒలంపిక్స్ తరువాత ఎరిక్ స్కాట్లాండ్‌లో ఒక గొప్ప ఒలింపిక్ హీరోగా పరిగణించబడ్డాడు. నేటి తరం ఉస్సేన్ బోల్ట్, మైఖేల్ జాన్సన్‌లకు సమానమైన కీర్తిని గడించాడు. అతనికి ఒలింపిక్ విజయంతో ఈ లోక సంబంధమైన ధనార్జనకు కావలసిన తలుపులన్నీ తెరచుకున్నాయి. కాని ఎరిక్ మాత్రం తన తండ్రి మరియు సోదరుల బాటలో చైనాకు మిషనరీగా వెళ్ళడానికి నిశ్చయించుకున్నాడు.

### చైనా దేశంలో ఎరిక్

ఎరిక్ వెళ్ళిన సమయంలో చైనా ప్రపంచ యుద్ధ ప్రభావంతో యుద్ధము, కరువు వంటి అనేక సమస్యలతో నిండి ఉంది. అతడు ఒక ఆంగ్లో చైనీస్ కళాశాలలో టీచర్‌గా వృత్తి కొనసాగించి అనతికాలంలోనే చైనా విద్యార్థుల ఆదరాభిమానాలను పొందాడు.

1932లో ఫ్లొరెన్స్ మెకంజీ అనే కెనడాకు చెందిన మిషనరీల కుమార్తెను వివాహం చేసుకున్నాడు. వారికి పెట్రీషియా, హీథర్, మౌరీన్ అను ముగ్గురు కుమార్తెలు జన్మించారు. 1937లో జపాన్ వారు ఉత్తర చైనాను ఆక్రమించారు. అప్పటి జపాన్ సైనికుల క్రూరత్వాన్ని చూసిన ఎరిక్ తనకు చేతనైనంత వరకు చైనా వారికి సహాయపడాలని నిశ్చయించుకున్నాడు. అతడు వారికి క్రైస్తవ గీతాలు పాడటం నేర్పించేవాడు. అనేక గాయపడిన సేవకులకు తన ప్రాణాలొడ్డి సహాయం చేసేవాడు.

1941లో చైనాలో పరిస్థితులు మరింతగా విషమించాయి. బ్రిటిష్ దేశస్థులందరూ ఆ దేశాన్ని విడచి రావలసిందిగా వారి ప్రభుత్వం ఆదేశించింది. ఎరిక్ ఆ పరిస్థితులలో చైనాలోనే ఉండిపోవాలని ఆశించాడు. గర్భవతైన తన భార్యను, ఇద్దరు కుమార్తెలను కెనడాకు పంపించాడు. వారిని ఇకముందు తాను చూడబోనని అతడు ఊహించలేదు.

### యుద్ధ శిబిరంలో ఎరిక్

యుద్ధంలో అమెరికా కూడా పాల్గొనడంతో జపాన్ సేనలు చైనాలోనికి మరింతగా చొచ్చుకొని వెళ్ళాయి. 1943లో సియావోచంగ్ ప్రాంతాన్ని కూడా ఆక్రమించాయి. అక్కడ ఉన్న పాశ్చాత్యులనందరిని వీజెన్ (Wijen) యుద్ధ శిబిరానికి తరలించారు. అది రెండవ ప్రపంచ యుద్ధ కాలంలోని అతి పెద్ద యుద్ధ శిబిరం.

ఆ శిబిరంలో ఉన్నప్పుడు, ఎరిక్ తన పరిచర్యను తన చుట్టూ అవసరతలో ఉన్న వారి మధ్య కొనసాగించాడు. అతడు బలహీనులకు, వృద్ధులకు తన ఆహారాన్ని ఇచ్చేవాడు. అక్కడ ఉన్న యవ్వనస్తులకు ఫుట్ బాల్ పోటీలను నిర్వహించేవాడు. ఒకనాడు ఒక పిల్లవాడు చలిలో పాదరక్షలు లేకుండా ఉండడం చూసి తన ఒలింపిక్ రేస్‌లో విజయానికి ఉపయోగపడిన షూస్‌ని అతనికి ఇచ్చేసాడు.

ఎరిక్ తన చుట్టూ ఉన్న ఖైదీలకు జపాన్ సైనికులను ద్వేషించకుండా వారి నిమిత్తమై ప్రార్థించమని అర్థించేవాడు. శిబిరానికి సరిగా ఆహారం అందక అక్కడి వారి పరిస్థితి దుర్భరంగా మారింది. శరణార్థుల సహాయం నిమిత్తమై విన్స్టన్ చర్చిల్ చేసిన అభ్యర్థన మేరకు శిబిరం నుండి విడుదల చేసే వారి పట్టికలో అతడిని చేర్చారు. కాని ఎరిక్ తన స్థానంలో గర్భవతిగా ఉన్న ఒక యువతి బయటకు వెళ్ళే విధంగా అధికారులను కోరాడు. అతడు అక్కడే ఉండి మిగతా ఖైదీలకు తన సహాయాన్ని అందించాడు. కొన్ని దినాలకు అతని ఆరోగ్యం క్షీణించి ఫిబ్రవరి 21, 1945లో తన విడుదలకు ఐదు మాసాల ముందు ఆ శిబిరంలోనే ఎరిక్ మరణించాడు. అతని మరణవార్త ఆ శిబిరంలోని వారినే కాక స్కాట్లాండ్ దేశస్థులను కూడా దుఃఖసాగరంలో నింపింది.

### ఎరిక్ సేవలకు చైనా దేశపు గుర్తింపు

ఎరిక్ లిడిల్ సేవలను ప్రస్తుత చైనా ప్రభుత్వం కూడా గుర్తించి అతనికి ఘనంగా నివాళులర్పించింది. చైనాలో పుట్టి ఒలింపిక్ పతకాన్ని అందుకున్న మొదటి వ్యక్తిగా ఎరిక్‌ను గుర్తించింది. అతనిని యుద్ధ వీరునిగా కూడా పేర్కొంటూ టియాన్జేన్‌లోని అతని గృహాన్ని చరిత్రాత్మక స్థలంగా తీర్చిదిద్దారు. వీజేన్ యుద్ధ శిబిరంలో ఒక రాతి ఫలకాన్ని అతని సంస్మరణార్థం ఆవిష్కరించారు. అనేక టీవీ ఛానెల్స్‌లో అతని జీవిత విశేషాలతో కూడిన డాక్యుమెంటరీని బీజింగ్ ఒలింపిక్స్ ముందు ప్రదర్శించారు. ఒక మూవీ చానెల్ వారు 'ఛారియట్స్ ఆఫ్ ఫైర్' చిత్రాన్ని అనేక మార్లు టెలికాస్ట్ చేశారు. దాదాపు 850 మిలియన్ల ప్రజలు ఆ చిత్రాన్ని చూశారని అంచనా. 'రన్నింగ్ ద రేస్' అనే అతని జీవిత చరిత్ర గ్రంథాన్ని చైనా మాండరీన్‌లోనికి అనువదించి అనేక ప్రతులను ఉచితంగా పంచారు. తమ దేశస్థులు కానివారికి చైనా ఇటువంటివి చేయడం చాలా అరుదు. క్రీడలలోని అంశాలు, ప్రపంచ శాంతి, సమర్పణలోని దీవెన, క్షమాపణ మొదలగు అంశాలతో కూడిన అతని జీవిత చరిత్రను 'ద ఫ్లయింగ్ మాన్' అనే చిత్రం ద్వారా ఈ తరానికి అందించాలనే ఉద్దేశంతో చిత్ర నిర్మాణాన్ని కూడా చేపట్టారు. ఎరిక్ జీవిత చరిత్రను మరణించిన ఎన్నో సంవత్సరాల తర్వాత కూడా అనేకులను ప్రభావితం చేస్తూనే ఉంది. ●

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల ఆధారంగా వ్రాయబడింది)

**రూత్ వినయ్,** గర్ల్స్ మినిస్ట్రీ డిపార్ట్‌మెంట్ సెక్రెటరీ మరియు కూకట్ పల్లిలో గ్రాడ్యుయేట్‌గా ఉంటున్నారు




## పుస్తక పరిచయం

| | |
|---|---|
| 1. Book Title | : Married to an Angel |
| 2. Author | : Stephen P. Mendoza |
| 3. No. of Pages | : 188 |
| 4. Publishers | : GS Books, Hyderabad |
| 5. Cost | : Rs. 90/- |

**- Ravikumar**

Have you ever heard people refer to their spouses as ANGELS? If a person lives godly life, gives his or her partner greater honor, shines with sound spiritual qualities, responds to one's deepest needs selflessly, we find no difficulty in calling him/her an angel. Usually we relate the word 'angel' to wives but in this book, the author's mother is calling her husband an angel. Author and his siblings have never heard mummy or Daddy quarreling or even speaking harshly to each other. The author was inspired by his parents' marriage relationship which made him to establish his own family as a godly family. Now, focusing on marriage and family, he and his wife host a radio program with the title, "Married to an Angel". They have four daughters. Author Dr. Stephen P.Mendoza holds a Doctorate in Scriptural Psychology. Vice President of International Mission ministries for Latin America and the Caribbean.

It has 10 chapters. Beginning chapter explains 5 biblical reasons for marriage - Companionship, Assistance, procreation, to avoid sexual immorality and a sign of maturity which help the singles to understand the biblical reasons for marriage. A big question "how shall two become one? is answered and proven by 3 things which are sexual union, transparent union and spiritual union. The book gives 8 pillars for a wonderful marriage. Pillar 1 is Spirituality: The role of Holy Spirit in a family to bear fruit of the spirit as a family and the role of God's word in the marriage for its perfection is explained. It also covers three individuals Husband, wife and Jesus Christ the mediator who involves in a Christian marriage. Pillar 2 is Selflessness: Making adjustments in 3 areas - mental adjustment, physical adjustment and spiritual adjustment is explained and also Selflessness in 5 aspects. Selflessness in finance, Selflessness in Social life, Selflessness towards in laws, Selflessness in Appearance, Selflessness in common courtesy.




Pillar 3 is Communication: One of the most common complaint in marriage counselling is lack of communication. It is mainly explained in two angles, that are the Talking angle and the Understanding angle. Barriers to effective speech and listening, Effective rules of speaking and listening, New angles of communication, communicating anger and Intimate communication are dealt with examples. Trust is pillar 4 as it is the catalyst

for love to grow and become strong. Trust allows couples to open their hearts and become vulnerable to each other. Money management is no smaller matter. Pillar 5 explains 5 topics on Managing Finances as- TTM concept, Giving- God's best plan, Debit Worthiness, Investment and wealth generation and Preparing for old age. One of the major reasons for marital conflict today is the cross-fertilization of roles or a total disregard for roles. Understanding roles of husband and wife as pillar 6 is explained practically with 20 survey questions for husband and wife separately. Marriage must be under-girded with a commitment to make this relationship last. Commitment to the marriage vows, to communicate, to love, to solve problems and to Christ is explained as pillar 7. Pillar 8 highlights the need for romance that lasts throughout the marriage and also stresses the importance of couples understanding the factors affecting sex, both in positive and negative ways. These guidelines for a wonderful marriage help our family to assess and to secure our marriage.

This manual sums up four points KEYS to a successful marriage, K- Knowledge, E- Equity, Y-Yielding and S-Satisfaction. This book will sure help couples to establish a wonderful marriage, work towards a bright and beautiful future and to call and testify each other as an angel. •

**Ravikumar,** Staff, Dilsukhnagar

✦✦✦✦✦✦✦✦

## WELCOME TO OUR NEW STAFF

**FIELD STAFF**



| | |
|---|---|
| NAME | : RAMAKRISHNA BODA |
| QUALIFICATION | : MCA |
| HOBBIES | : PLAYING CRICKET |
| STRENGTHS | : PATIENCE, HUMBLENESS |
| DISHES | : MUTTON CURRY, BRINJAL CURRY, GONGURA CHUTNEY |
| PLACE | : VILLAGE FARMS |
| BASE | : VIKARABAD |

**FIELD STAFF**



| | |
|---|---|
| NAME | : KAVALAKUNTLA KIRAN KUMAR |
| QUALIFICATION | : M. TECH |
| HOBBIES | : LISTENING MUSIC, READING BOOKS, PLAYING GAMES |
| STRENTHS | : COMMUNICATION WITH OTHERS, COUNSELLING |
| DISHES | : LEMON RICE WITH AALU CURRY |
| PLACE | : DARJEELING |
| BASE | : MANCHERIAL |

**FIELD STAFF**



| | |
|---|---|
| NAME | : P. NAGESWARA RAO |
| QUALIFICATION | : B.COM, M.S.W |
| HOBBIES | : READING BOOKS, GARDENING, PLAYING CRICKET |
| STRENGTHS | : HARD WORKING, CONFIDENCE |
| DISHES | : EGG AND RASAM |
| PLACES | : JERUSALEM, MANALI |
| BASE | : KHAMMAM |

**OFFICE STAFF**



| | |
|---|---|
| NAME | : SK. RAHAMATULLAH |
| QUALIFICATION | : B.A. |
| HOBBIES | : READING BOOKS, PLAYING CRICKET |
| STRENGTHS | : HARD WORKING |
| DISHES | : GULAB JAMUN |
| PLACES | : OOTY |

కథానిక

# గుర్తొచ్చిన శిష్యత్వం



- వి.శ్యామల కృపారావు

**"నిన్ను వెంబడించెద - నీ కాడి మోయుదున్**
**నీదు పాదముల చెంత - నే నేర్చుకొందును**
**మాదిరి నీవె - నెమ్మది నీవే**
**దీనుడవు యేసయ్యా**

**లోకాశలన్ని నీ కోసం**
**నేనింక ఆశించను**
**లోపంబులేని ప్రేమతో**
**నీ కోసం జీవింతును**

**ప్రేమ సువార్త ప్రకటింప**
**భారంబు మోపితివి**
**సత్య మార్గంబు చాట**
**పంపుము నా ప్రభువా"**

ఉదయాన్నే లేచి వాట్సాప్ మెసేజేస్ చెక్ చేసుకుంటే ఉన్నట్టుండి ఈ పాట నా చెవులకు ఎంతో మృదుమధురంగా విన్పించింది. కిచెన్‌లో పని చేసుకుంటూ పాటలు వింటూ ఉన్నదేమో? నా భార్య కరుణ, గీతావళిలోని తన కిష్టమైన పాటలు పెట్టుకుంటూ ఉంటుంది అప్పుడప్పుడు.

ఈ పాట... ఈ పాటనే కదూ నన్ను విద్యార్థిగా ఉన్నప్పుడు ఎంతో ప్రభావితం చేసింది. ఆ పాట భావం, రాగం... అస్సలు మర్చిపోలేదు. ఆ రోజు డి.టీ క్యాంపులో... దేవునికి నిజ శిష్యునిలా జీవించాలని నిర్ణయించుకోవడానికి ఈ పాట కూడా ఒక కారణం.

అప్పటికీ... ఇప్పటికీ ఆ పాటలో ఏ మాత్రం మాధుర్యం తగ్గలేదు. పాతబడలేదు. ఎప్పుడు విన్న మనసు సంతోషంతో నిండిపోతుంది. అలా... ఆయన పాదాల ముందు వాలి పోవాలనిపిస్తుంది. ఆ పాటలో మార్పు లేదు. జరిగిన మార్పంత నాలోనే.

"దేవా! నా భవిష్యత్, నా కుటుంబ సమస్యలు, నా నిరుద్యోగత, నా కష్టాలన్నీ నా శిష్యత్వానికి అడ్డు వస్తాయోమో? ఇవన్నీ నీవే పరిష్కరించు" అని ప్రార్థన చేసుకోనేవాడిని. ఆయన శిష్యునిగా కొనసాగుతూ, ఆయన వద్ద నేర్చుకోవాలని ఆయనకూ ఇష్టమే కనుక కుటుంబ సమస్యలన్నీ ఒక్కొకటి తీర్చాడు. మంచి ఉద్యోగాన్ని ఇచ్చాడు. సాటియైన సహకారిని ఇచ్చాడు. చక్కటి ఆరోగ్యకరమైన ఇద్దరు పిల్లలనిచ్చాడు. సొంత ఇల్లు, కారు... అన్నీ ఇచ్చాడు. అన్నీ ఇచ్చిన ఆనందంలో... నా శిష్యత్వాన్ని మర్చిపోయాను. పనుల్లో పడి క్షణం తీరిక దొరకని పరిస్థితి ఏర్పడింది. అనుదిన జీవితపు హడావిడిలో ప్రశాంతత కరువయ్యింది. చిన్న విషయాలకే కంగారుపడి బెంబేలెత్తి పోతుంటాను. నిరాశ మేఘాలు కమ్మేసినప్పుడు ఆయన చూపిన దారి మసకేసినట్లు కన్పిస్తుంది.

అపనమ్మకం. దిగులు, విసుగు, కృంగిపోవడం ఇవన్ని ఆయన స్వరాన్ని విననివ్వకుండా చేస్తాయి. పడుతూ... లేస్తూ... ఈ హడావిడి జీవన శైలిలో నా శిష్యత్వాన్ని... ఎప్పుడో... ఎక్కడో మర్చిపోయాను. నన్ను దారిలోకి తేవడానికి దేవుడు ఎంతోమందిని ఉపయోగించాడు. అన్నలు, అక్కలు తమ సమయాన్ని వెచ్చించి నన్ను కౌన్సిల్ చేసేవారు, ప్రార్థన చేసేవారు. ఇప్పుడున్నంతగా , అప్పుడు వాట్సాప్‌లు, మెససేజ్‌లు ఏవీ అందుబాటులో ఉండేవి కావు. వాళ్ళు కష్టపడి హాస్టల్ రూమ్‌కు వచ్చేవాళ్ళు. బైబిల్ స్టడీ తీసుకోవడానికి, ఇంకోదానికి కాకుండా కేవలం చూడడానికి, కలవడానికి వచ్చేవారు. సునీల్ అన్న, సుధాకర్ అన్న, విజయ్ అన్న వాళ్ళందరూ గుర్తొచ్చి వారి పట్ల మనసంతా కృతజ్ఞత భారంతో నిండిపోయింది.

ఇప్పటికి కూడా చిన్నవాడిలాగే ప్రేమతో చూస్తారు. సొంత తమ్ముడి లాగా పలకరిస్తారు. ఎంత బాధ్యతగా వ్యవహరిస్తారు. ఇంత ప్రేమ వారికెక్కడిది?

నేను పొందిన ప్రేమ ఇతర తమ్ముళ్ళపై నేను చూపించలేనే? ఫోను ఎప్పుడూ నా చేతిలోనే ఉన్నా కనీసం వారానికి ఒకసారైనా కాల్ చేసి పలకరించలేను. బాధ్యతగా ప్రార్థించలేను. "మీరు మీ స్వంత కార్యములనే చూచుకొంటున్నారు" అని ప్రభువు చాలాసార్లు హెచ్చరించినా ఫలితం లేదు.

**'లోపంబు లేని ప్రేమతో**
**నీ కోసం జీవింతును'** అని పాడిన పాటలు...

తీసుకున్న నిర్ణయాలు ఏమయ్యాయి? హడావిడిలో మర్చిపోయానా? సరిదిద్దుకోవాల్సిన పరిస్థితులలో సర్దుకు పోతున్నానా? నేను అందుకొన్నవి, పొందుకున్నవి ముందు తరాల వారికి అందించలేకపోతున్నాను?

శిష్యులు ఆయన వెంట వెళ్ళారు, ఆయనతో కూడా వెళ్ళారు. అలాగే నేను ఆయనతో పాటు చనిపోవుటకు వెళ్ళామనుకున్న క్షణాలు కూడా గుర్తొచాయి. ఇప్పుడైతే ఆయనను సిలువలో ఒంటరిగా వదిలేసి పారిపోయిన శిష్యునిలా ఉన్నాను.

ఒక మంచి శిష్యునిగా నేను ఆయనను వెంబడించకపోతే, నన్ను మాదిరిగా ఉంచుకొన్న యువతకు, నన్ను గమనిస్తున్న భావితరానికి నేను వాళ్ళను కష్టాల్లో ఆదుకోకపోతే, సమస్యల్లో తోడుగా ప్రార్థించకపోతే... చేయూత నిచ్చి సహకారం అందించకపోతే... వారి బాగోగులు పట్టించుకొనకపోతే...

ఇది చాలా కఠినమైనదని సణుగుకొని... వెనుక అడుగు వేసి... మరి ఎన్నడునూ ఆయనను వెంబడింపకుండా వెళ్ళిపోతారేమో?


నాలాగా సరిగా శిష్యతం చేయని వారి వలన భవిష్యతులో... శిష్యులే ఉండరేమో? అనే ఆలోచన కలిగి ఒక్కసారిగా వెన్నులోంచి భయం పుట్టు కొచ్చింది.

"వెళ్ళి సువార్తను ప్రకటించి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి" అంటే కేవలం సువార్తను ప్రకటించి, దానితో తృప్తిపడకుండా వారిని శిష్యులనుగా తయారు చేసే వరకు కృషి చేయాలనే ఆత్మీయ సత్యం గుర్తొచ్చింది. కళ్ళెదురుగా క్యాలెండరులోని 'సర్వ సృష్టికి వెళ్ళి సువార్తను ప్రకటించి వారిని శిష్యులనుగా చేయుడి' అనే వాక్యం గాలికి కదులుతూ మళ్ళీ బాధ్యతను గుర్తుచేసింది. •

**వి.శ్యామలా కృపారావు, టీచర్ మరియు ఎ.జి.జోన్‌లో గ్రాడ్యుయేట్‌గా ఉంటున్నారు**

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## సాక్ష్యం



నా పేరు కిరణ్ కుమార్ కవలకుంట్ల. మా ఊరు దరిమడుగు గ్రామం, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర. నేను మా కుటుంబంలో మూడవ సంతానం. నా తల్లిదండ్రులకు నా కంటే ముందుగా అక్క, తర్వాత అన్న జన్మించారు. తరువాత నేను, చెల్లెలు జన్మించాం. నా చిన్నతనంలో అంటే 5 సం॥రాలు ఉన్నప్పుడు, మా నాన్నగారు లివర్ వ్యాధితో చనిపోతారని అందరూ చెప్పారు. మా ఊరు, ఇతర పట్టణాల వైద్యశాలల్లో వైద్యులు అందరూ ఇక ఈయన బ్రదకడని చెప్పారు. కానీ దేవుని కృప వలన చెన్నై తీసుకెళ్ళారు. అక్కడ దేవుడు స్వస్థపరిచి సజీవునిగా ఇంటికి తీసుకువచ్చాడు. ఈ కారణం చేత మా తల్లిదండ్రులు యేసు క్రీస్తును రక్షకునిగా అంగీకరించి కొనసాగుతున్నారు. ఇందువలన నేను చిన్న వయసు నుంచే సండే స్కూల్‌కు వెళ్ళడం, కంఠత వాక్యాలు అప్పచెప్పడం, చర్చిలో పాటలు పాడడం, ఇంకా యేసు ప్రభువు గురించి మరింత ఎక్కువ తెలుసుకున్నాను. నా దేవుడే కదా అన్నట్లు అనుకునేవాడిని. పాటలు, వాక్యం చదవడం, క్రమంగా చర్చికి వెళ్ళడం, వీటి ద్వారా నేను దేవుడిని నమ్మాను అనుకునేవాడిని. కాని రక్షణ గురించి ఎవ్వరూ చెప్పలేదు నాకు. అవగాహన లేదు. ఇలాగు నా ఇంటర్మీడియేట్ అయిన తరువాత, ఇంజనీరింగ్ సీటు కొరకు ఆగష్టు 28, 2010 న దేవుడిని అడిగాను. దేవుడు యెషయా 60:20 ద్వారా నేను నా పాపాల్ని క్రీస్తు వద్ద ఒప్పుకొని రక్షించబడ్డాను. తర్వాత డి.టీ క్యాంపుకు వెళ్ళాను కాని ఏమీ అర్థమవ్వలేదు. యు.ఇయస్.ఐ అస్సలు అర్థమవ్వలేదు. తర్వాత ఇంజనీరింగ్ రెండవ సం॥లో క్రీస్తుని విడిచి లోకం వైపు ఆకర్షితుడినయ్యాను. బి.టెక్ మూడవ సం॥ రెండవ సెమిస్టర్‌లో ఒక గ్రాడ్యుయేట్ ద్వారా దేవుడు మాట్లాడాడు. జూలై 7, 2013న నేను లూకా 15:7 ద్వారా తిరిగి ఆయనకు సమర్పించుకున్నాను. యెషయా 43:25 ద్వారా రక్షణ నిశ్చయత పొందాను. తర్వాత నుంచి ఇ.యు ద్వారా దేవుడు ఎన్నో విషయాలను నేర్పించాడు. నా ఇంజనీరింగ్ చివరి సం॥లో యన్.యం.టి.సి-2014 వెళ్ళాను. అక్కడ దేవుడు నాతో లూకా 14:26, 27 ద్వారా సేవ కొరకై నాతో మాట్లాడాడు కాని నాకు అర్థం కాలేదు. తరువాత యం.టెక్‌లో జాయిన్ అయ్యాను. ఇంజనీరింగ్ కాలేజ్‌లో రెండు సం॥లు అసిస్టెంట్. ప్రొఫెసర్‌గా పని చేశాను. 2016 నుండి 2019 వరకు హైదరాబాద్‌లో ఏఇఇ మరియు ఐఇయస్ కోచింగ్ తీససుకుని సిద్ధపడుచున్నాను కాని దేవుడు 2014 నుంచి 2019 వరకు సేవ కొరకైన విషయాలు మాట్లాడుతున్నాడు (ఆది 12:12, యెషయా 6:8, మత్తయి 11:28,29, సామె 29:1). ఇలాగు ప్రతిసారి దేవుడు మాట్లాడుతున్నప్పటికి సేవకు రావడం ఇష్టం లేక ప్రార్థన చేసుకోలేదు కాని మే 2019లో హైదారాబాద్‌లోని యల్.టి క్యాంపుకు వెళ్ళినప్పుడు దేవుడు నాతో "ప్రభువు చిత్తం చేయువాడు తన మనసులో, పనుల్లో సంతోషిస్తాడు" అని చెప్పాడు. అప్పుడు హైదారాబాద్ గ్రాడ్యుయేట్స్‌తో పంచుకున్నాను. నన్ను ప్రోత్సహించి ప్రార్థన చేసుకోమన్నారు. ఒకవారం ఉపవాసముండి ప్రార్థన చేసినప్పుడు, దేవుడు నాతో యెషయా 66వ అధ్యాయం ద్వారా మాట్లాడాడు. తర్వాత స్టేట్ సెక్రటరీ సుధీర్ అన్నతో మాట్లాడాను. అన్న గ్రాడ్యుయేట్ హైల్పర్‌గా చేస్తే బాగుంటదని ప్రోత్సాహించారు. ఒక నెల వేచియుండి దేవుడు నిర్గ 3:10-12, యెహే 22:30 ద్వారా మాట్లాడినప్పుడు జూలై 1, 2019 నుండి జూన్ 2020 వరకు వరంగల్ జిల్లాలో గ్రాడ్యుయేట్ హైల్పర్‌గా చేయుటకు ఆయన కృప చూపించాడు. ఒక సం॥ వరకు దేవుడు తన పరిచర్య కొరకై నన్ను సిద్ధపరిచాడు. దేవుని చిత్తమును బట్టి యు.ఇ.యస్.ఐ-టి.యస్‌లో స్టాఫ్ కో-ఆర్డినేటర్‌గా ఏప్రిల్ 1, 2021న జాయిన్ అయ్యాను. ప్రస్తుతం ట్రైనింగ్‌లో ఉన్నాను. దేవునికే మహిమ కలుగును గాక!

**సుత్తి అంశాలు**

1. స్టాఫ్ కోఆర్డినేటర్‌గా సెలక్ట్ అయిన దానిని బట్టి
2. కరోనా టైంలో మా కుటుంబాన్ని దేవుడు కాపాడినందుకు

**ప్రార్థానాంశాలు**

1. క్రొత్తగా మంచిర్యాల, అదిలాబాద్ జిల్లాలో బేస్ ద్వారా పరిచర్య చేయుటకు దేవుడు నాకు అవకాశం కల్పించాడు. ఆ ప్రదేశంలో చేయబడే పరిచర్య కొరకు.
2. మా కుటుంబ ఆరోగ్యం, ఆత్మీయ ఎదుగుదల కొరకు
3. అన్న, చెల్లెలు, నేను దేవుని చిత్తానికి లోబడి వివాహం చేసు కొనునట్లు

**కిరణ్ కుమార్ కవలకుంట్ల,** స్టాఫ్ కో-ఆర్డినేటర్, మంచిర్యాల



# Mulugu

Dear brothers and sisters in Christ, Iam very happy to write few things on Mulugu, one of the focus areas of united Warangal District. Mulugu is a newly formed district. It is the least populated district in the state though it is a renowned place. It is a place of interest for: 1. MEDARAM JATHARA (Sammakka Saralamma Jathara), which is the largest Tribal Festival in Asia and the second largest Tribal Festival in the world 2. Ramappa Temple 3. Laknavaram Lake 4. Bogatha Waterfall and many more. But for UESI-TS, it is a PLACE to PRAY to WIN many SOULS. Mulugu is thickly populated with tribal people (75%). Mostly their beliefs and attitudes are against Christ. Young people passionately follow the present trends and are like sheep without a shepherd. Eturnagaram, Govindaraopet, Pasra and Thadwai are some of the important towns and college centers in the newly formed district.



Mulugu has been an outreach center for united Warangal district for the past several years. Even though gospel evenings, Christmas programs were conducted at Mulugu, ministry could not be established. Students, graduates and staff from Warangal regularly pray and visit Mulugu. At present, Mr & Mrs. P. Shankar, graduate family living at Govindaraopet is working hard to start ministry at Mulugu. Former staff and graduate helpers put many efforts to get student contacts and to start a Bible study. Your prayers are needed to reach this place.



**PRAY FOR**

1. New student contacts
2. The need of graduate families
3. God's guidance to prepare a right root map in the present scenario
4. His power to wipe out idol worship from the peoples' mind heart.
5. Mr & Mrs. P. Shankar, so that God may grant them children.



**JUNIOR COLLEGES:** 1. T.S.W.R. Junior College 2. Maharshi Junior College 3. Master Junior College 4. Government Junior College

**DEGREE COLLEGES:** 1. Maharshi Degree College 2. Master Degree College 3. Government Degree College

**P.G. COLLEGE:** Maharshi P.G. College

**Anil Mathangi,** Assistant professor of English in Vaagdevi Engineering College and DC, Warangal.



# ఆసా

– మాధవి సుధీర్

ఆసా రాజు యూదా రాజ్యానికి మూడవ రాజు. దేవుడైన యెహోవా దృష్టికి అనుకూలంగాను యాథార్థంగా నడిచిన రాజు అని బైబిల్‌లో వ్రాయబడిన వ్యక్తి. ఆసా తన 41 సం॥రాల పరిపాలనలో అన్య దేవతల బలిపీఠాలను పడగొట్టి, ఉన్నత స్థలములను పాడుచేసి, ప్రతిమలను పడగొట్టి దేవుని ఆశ్రయించి ధర్మశాస్త్రానికి విధేయత చూపించేలా తన దేశ ప్రజలకు ఆజ్ఞాపించాడు. ఆసా కాలంలో దేవుడు రాజ్యానికి నెమ్మది కలుగజేసాడు. ఇతని పరిపాలన కాలంలోనే ఇశ్రాయేలు దేశాన్ని ఏడుగురు రాజులు పరిపాలించారు. ఇది యూదాలో ఉన్న స్థిరమైన పరిపాలనకు కొలమానం. ఆసా జీవితంలో అత్యంత విచారకరమైన విషయం జీవితం చివర్లో దేవుని మీద తనకున్న అచంచలమైన విశ్వాసం చెదిరిపోయింది. మొదటి యుద్ధ సంక్షోభంలో ఎంతో అద్భుతంగా దేవుని సహాయం కోసం ప్రార్థించి విజయాన్ని పొందిన ఆసా రెండవ సారి దేవుని విస్మరించి లౌకిక సహాయం కోసం శత్రురాజును ఆశ్రయించాడు.

## మొదటి సంస్కరణ

తండ్రి అబీయా మరణించిన తరువాత ఆసా అధికారంలోనికి రాగానే తన దేశాన్ని నిజ దేవుని వైపు తిప్పడానికి మొదటి ప్రాధాన్యతనిచ్చాడు. మత సంస్కరణలు చేపట్టాడు. అన్యదేవతల బలిపీఠాలను పడగొట్టి, ప్రతిమలను, దేవతా స్థంబాలను పడగొట్టించాడు. యూదా వారందరిని దేవుడైన యెహోవానే ఆశ్రయించాలని ధర్మశాస్త్ర ప్రకారం నడవాలని ఆజ్ఞాపించాడు. దేవుడు తనకు విశ్రాంతిని, దేశానికి నెమ్మదిని ఇచ్చిన ఆ సం॥ల్లోనే ఆసా ముందు చూపుతో పట్టణాల ప్రాకారాలను కట్టించాడు. అంతే కాకుండా 5 లక్షల 80 వేలమంది సైన్యానికి శిక్షణ యిచ్చి, యుద్ధానికి సన్నద్ధగా ఉండడానికి జ్ఞానంగా సమయాన్ని వాడుకున్నాడు (2 దిన 14).




"

**జీవితంలో మనం పొందిన విజయాలకంటే పరుగును బాగా పూర్తి చేయడమన్నది చాలా ముఖ్యం.**

**కూషు (ఇథియోపియా) దాడి నుండి దేవుని అద్భుత రక్షణ**

యుద్ధ సన్నాహాలు, నెమ్మది సం॥రాల తరువాత, కూషు రాజైన జెరహు తన గొప్ప సైన్యంతో యూదా దేశంపై దాడికి దిగాడు. వారి ముందు ఆసా సైన్యం ఎంతో బలహీనమైనది. అయితే ఆసా 2 దిన 14:11లోని తన నిస్సహాయతను, దేవుని శక్తి మీద వారికున్న అచంచల విశ్వాసాన్ని అద్భుతమైన ప్రార్థనతో వ్యక్తం చేస్తాడు. ఈ యుద్ధంలో దేవుడే వారికి అసాధారణ విజయాన్ని పెద్ద మొత్తంలో కొల్లసొమ్ముని, విస్తారమైన పశు సంపదను దయచేసి ఆశ్చర్యపరిచాడు.

**రెండవ సంస్కరణ**

యుద్ధంలో విజయాన్ని పొంది తిరిగి వచ్చిన రాజు మరియు ప్రజలందరితో దేవుని ప్రవక్తయైన అజర్య “ఈ విజయం ప్రభువు నుండి వచ్చినదని చెప్పి, ఆసాకు ముందున్న రాజుల కాలంలో దేశంలో ఉన్న కల్లోలం, అసమాధానం, శ్రమను గుర్తు చేశాడు. మరియు దేవుని పట్ల వారి నిబద్ధతను తిరిగి నూతన పరచుకోవాలని హెచ్చరిస్తాడు. అప్పుడు ప్రజలందరూ పూర్ణ హృదయంతో ప్రమాణం చేసి పూర్ణ మనసుతో దేవుని వెతికారు. రాజైన ఆసా హేయ విగ్రహాలను తీసివేసి యెహోవాకు బలిపీఠాన్ని కట్టించి, పరదేశులను సమకూర్చాడు. అంతే కాకుండా తన అవ్వ మయకా నిర్మించిన దేవతను ఇరగగొట్టించి, కాల్చి ఆమె పట్టపు రాణి కాకుండా తొలిగిస్తాడు. అప్పుడు ఆసా ఏలుబడిలో దేవుడు మరొక 20 సం॥రాలు యుద్ధం లేకుండా నెమ్మది కలుగజేస్తాడు (2 దిన 15).

**ఆసా పతనం**

35 సం॥రాలు ఆసా పరిపాలన తరువాత ఇశ్రాయేలీయుల రాజైన బయెషా సరిహద్దులను మూసివేసి యుద్ధానికి సిద్ధమౌతాడు. తీవ్రమైన ముప్పుగా పరిగణించిన ఆసా సహాయం కోసం సిరియా రాజైన బెన్హదదుతో చర్చించి, ఇశ్రాయేలు దేశంతో సిరియాకు ఉన్న శాంతిని విచ్ఛిన్నం చేసుకోవడానికి, దేవుని మందిరం, రాజనగరులలో ఉన్న వెండి బంగారాన్ని బెన్హదదుకు లంచంగా పంపిస్తాడు. ఫలితంగా సిరియ ఇశ్రాయేలు మీద యుద్ధం ప్రకటిస్తుంది. తన రాజ్యాన్ని కాపాడుకునే ప్రయత్నంలో బయెషా యూదాకు వ్యతిరేకంగా చేసిన యుద్ధ ప్రయత్నాలను విడిచి వెళ్ళిపోతాడు. దీని వల్ల యూదా సురక్షితంగా ఉంటుంది. కానీ ఇశ్రాయేలు మరియు యూదాకు చారిత్రక శత్రువైన సిరియాతో ఆసా చేతులు కలిపాడు. గత యుద్ధంలో ఆసా దేవుని మీద ఎట్లు ఆధారపడ్డాడో, దేవుడు ఎలా సహాయ చేశాడో ప్రవక్త హనానీ ఆసాకు గుర్తు చేసాడు. ప్రభువు హెచ్చరించిన తరువాత కూడా రాజైన ఆసా పశ్చాత్తాప పడకుండా కోపంతో హనానీని చెరశాలలలో పెట్టి, జనులను కూడా బాధించాడు. తరువాత రాజైన ఆసా తీవ్రమైన వ్యాధితో బాధపడతాడు. అప్పుడైన దేవుని దగ్గరకు రాకుండా శక్తిలేని వైద్యుల మీద ఆధారపడి తన ఏలుబడిలోని 41వ సం॥లో మరణించి, తాను సిద్ధపరచుకున్న సమాధిలో పాతిపెట్టబడ్డాడు.

**బలాలు**

1. జీవితంలో అనేక సం॥రాలు దేవుని ఆశ్రయించి, యదార్థంగా ప్రవర్తించాడు
2. అధికారంలోనికి రాగానే అన్యదేవతా ప్రతిమలను తీసివేసి దేశ ప్రజలందరూ దేవుని మాట వినాలని ఆజ్ఞాపించాడు.
3. నాయకత్వంలో తను చూపిన విధేయత, తీసుకున్న సంస్కరణల వల్ల దేశంలో నెమ్మది కలిగింది.
4. తన నిస్సహాయ స్థితిలో దేవుని ప్రార్థించి గొప్ప సైన్యం మీద విజయం పొందాడు.
5. ప్రవక్త అజర్యా మాటను బట్టి యెహోవా బలిపీఠమును కట్టించి, ప్రజలందరూ ప్రభువుతో నిబంధన చేసికోవడానికి కారణమయ్యాడు.

**బలహీనతలు**

1. దేవుని నమ్మకత్వాన్ని మరిచిపోయి, శత్రు రాజ్యంతో పొత్తు పెట్టుకొని దాని సహాయం కోసం లంచమిచ్చాడు.
2. దేవుని గద్దింపును తిరస్కరించి, ప్రవక్త హనానీని బంధించి ప్రజలను బాధించాడు.
3. అనారోగ్యంతో బాధపడతూ కూడా దేవుని దగ్గరకు రాకుండా వైద్యులను ఆశ్రయించి వాధ్యితోనే మరణించాడు.

**నేర్చుకోవాల్సిన పాఠాలు**

మన జీవితంలో మరణించే వరకు ఆయన మాటకు విధేయత చూపడం, ఆయన ఎదుట యాథార్థంగా జీవించడం చాలా ముఖ్యం.

సమస్యలలో అహంకారంతోనే, మితిమీరిన ఆత్మ విశ్వాసంతో, స్వంత జ్ఞానంతో దేవుని నమ్మకత్వాన్ని మరచిపోయి ప్రత్యామ్నాయ మార్గాలు వెతకకూడదు.

ఎంతో అనుభవమున్నా, విశ్వాస జీవితంలో ఎన్నో విజయాలను చూసినా, తొట్రుపడి విశ్వాసం నుండి తొలగిపోవడానికి ఏ సమయంలోనైనా అవకాశముంది.

ప్రతి విశ్వాసి పతకం పొందాలనే ప్రగాఢ వాంఛతో జెట్టిలా పరుగు పందెంలో ఉత్సాహంగా పాలు పొందుట మాత్రమే సరిపోదు దేవుని నియమం ప్రకారం పరుగెత్తాలి.

జీవితంలో మనం పొందిన విజయాలకంటే పరుగును బాగా పూర్తి చేయడమన్నది చాలా ముఖ్యం. •

1 రాజులు 15:9–24, 2 దిన 14, 15 అధ్యాయాలు

**మాధవి సుధీర్, స్టాఫ్, హైదరాబాద్**

# TREASURER'S REPORT

# కోశాధికారి కలం నుండి.....

**"... మా చేతిపనిని మాకు స్థిరపరచుము" (కీర్తనలు 90:17)**

ప్రియమైన **యు.ఇ.యస్.ఐ-టి.యస్** సభ్యులకు ప్రభు క్రీస్తు నామంలో శుభములు.

గత రెండు మూడు నెలలు కోవిడ్-19 సెకండ్ వేవ్ మనందరినీ చాలా కలవరానికి గురిచేసింది! అదే సమయంలో దేవునికి దగ్గరగా రావడానికి మరీ ముఖ్యంగా రాష్ట్రమంతా కలిసి ఎక్కువ సమయం ప్రార్థనలో గడపడానికి కూడా ఒక బలమైన కారణమైంది.

మరలా ఇంతకు ముందున్న దినాలు వస్తాయా? లేక ఇంతకు ముందులాగా సాధారణమైన పరిస్థితులు ఎప్పుడు వస్తాయో? అని ఎదురు చూస్తున్న వాళ్ళు ఎంతో మంది. కానీ గత రెండు సంవత్సరాలు గమనిస్తే మరల మునుపటి పరిస్థితులు చూడలేకపోవచ్చునని, ఇదే 'న్యూ నార్మల్' అని అర్థం చేసుకోని ముందుకు వెళ్ళవలసిన పరిస్థితి. కాబట్టి, మన ఆలోచనా విధానం, పరిచర్య చేసే పద్ధతులు తప్పకుండా కాలానుగుణంగా మార్చుకోని ఇప్పటి తరాన్ని ప్రభుకొరకు గెలుద్దాం. కీర్తనలు 90:17లో చెప్పబడినట్లు "మా దేవుడైన యెహోవా ప్రసన్నత మా మీద నుండును గాక మా చేతిపనిని మాకు స్థిరపరచుము మా చేతిపనిని స్థిరపరచుము". మనం చేసే ఏ పనైనా అది మన జీవనోపాధికి సంబంధించినదైనా లేక చేస్తున్న పరిచర్య అయినా ఆ గొప్ప దేవుడు స్థిరపరచులాగున ప్రార్థిద్దాం మరియు మన తోటివారిని పురిగొల్పుదాం. తప్పకుండా ఇది రాబోయే తరానికి "అననుకూల పరిస్థితులలో కూడా ఎలా పరిచర్యను ముందుకు తీసుకెళ్లవచ్చు, లేమిలో కూడా ఎలా తోటి వారికి సహాయపడుతూ సమిష్టిగా ముందుకు వెళ్ళవచ్చు" అన్నది ఒక మాదిరిగా ఉండబోతున్నదని మరవకుందాం.

**స్తుతించండి:**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. 2020-21 ఆర్థిక సంవత్సరం అకౌంట్స్ ఆడిటింగ్ పూర్తి చేసుకున్నందుకు

**ప్రార్థించండి:**

1. ప్రతి నెల బడ్జెట్ రూ.7.7 లక్షల కొరకు (పెరిగే అవకాశమున్నది)
2. మన స్టాఫ్‌కు హెల్త్ ఇన్సూరెన్సు మొదటి దశ రెన్యూవల్‌కు అవసరమైన రూ.74,000 కొరకు
3. రీనా, రూబీలకు భవిష్యత్తులో అవసరానికి సహాయపడు రూ.4,00,000 కొరకు
4. స్టడీ సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేయడానికి
5. 100 కె.వి.ఎ ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ పనులు సకాలంలో పూర్తవులాగున


**ప్రశ్న:** కోవిడ్-19 సెకండ్ వేవ్ పరిస్థితులను బట్టి మా లోకల్ అకౌంట్‌ను 'జీరో' చేయలేకపోయాం, ఈ నెలలో చేయవచ్చునా?

**జవాబు:** స్టడీ సెంటర్ నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి కాబట్టి ఇప్పుడు మీరు పంపించే ఈ కాంట్రిబ్యూషన్ చాల ఉపయోగకరంగా ఉంటుంది కాబట్టి లోకల్ అకౌంట్‌ను 'జీరో' చేసి తప్పక పంపించగలరు.

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
డి.అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| Jun-21 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 5,82,388.00 | Field Staff Salaries | 4,69,592.28 |
| Staff Support | 81,000.00 | Office Staff Salaries | 1,30,656.44 |
| SWF | 16,327.08 | Gratuity Fund | 16,179.00 |
| Deficit | 1,04,701.58 | Health Insurance | 74,217.00 |
| | | MUT | 7,100.00 |
| | | Repairs & Maintenance | 34,166.94 |
| | | Staff Training | 8,505.00 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| **Total** | **7,84,416.66** | **Total** | **7,84,416.66** |
| | | | - |
| UESI (Support from EGF's) | 2,29,400.00 | UESI | 2,29,400.00 |

## జూలై '21 పజిల్ - ఎఫెసీయులకు (1-3 అధ్యాయాలు)




**అడ్డం**

1. పూర్వకాలమందు మనుష్యులకు తెలియపరచబడని మర్మం దేనివల్ల దేవుని పరిశుద్ధులు తెలుసుకొనగలుగుతున్నారు?
2. దేనిని కనబర్చాలని క్రీస్తుతో కూడా మనల్ని పరలోకలంలో కూర్చోబెట్టారు?
4. క్రీస్తు తాను సంపాదించుకొనిన వారికి విమోచన కలగాలంటే ఆత్మను ఏ విధంగా ఉంచారు?
5. ఇది క్రియల వలన కలిగినది కాదు
6. క్రీస్తు మర్మం పౌలుకు ఏవిధంగా తెలియపరచబడినది?
8. తన యెదుట ఎలా ఉండాలని దేవుడు మనల్ని ఏర్పరచుకొనెను (ఇందులో మొదటిది)
9. ఈ మనసు ఉండవలెనని పౌలు ఎఫెసీ సంఘం గురించి విజ్ఞాపన చేస్తున్నారు?
10. మనం ఆత్మమూలంగా, దేవునికి ఎందుకోసం కట్టబడుతున్నాం?
14. ఆయన రక్తం వలన అపరాధములకు క్షమాపణ అనగా?(కుడి నుంచి ఎడమకు )
16. యూదులతో పాటు సమాన వారసులై, వాగ్దానములోను పాలివారైన వారు?
17. రక్షణ సువార్త అనగా?

**నిలువు**

1. క్రీస్తు నందు ఏ విధమైన ఆశీర్వాదం మనకు అనుగ్రహింపబడెను?
2. అన్యజనులకు సువార్త పరిచారకుడైయ్యేందుకు పౌలుకు అనుగ్రమించబడింది?
3. రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచిన వారికి వాగ్దానం చేయబడిన ఆత్మ చేత కలిగే ఫలితం?
7. తన సంకల్పం బట్టి క్రీస్తు మనలను ఏ విధంగా ఏర్పరచుకున్నాడు?
9. వాయుమండల సంబంధమైన అధిపతిని అనుసరిస్తే ఏ విధంగా ధర్మాన్ని అనుసరిస్తారు?
11. ఏమి చేయాలని దేవుడు మనల్ని తన చేతితో సృజించాడు?
12. క్రీస్తు ఏమైయుండగా, అపొస్తలులును, ప్రవక్తలును వేసిన పునాది మీద కట్టబడియున్నారు?
13. సంఘం అనగా క్రీస్తు యొక్క
15. దేనిని బట్టి మనం ధైర్యమును, నిర్భయమైన ప్రవేశము కలిగియున్నాం?

– వినోద నాగిరెడ్డి, ఫ్యాకల్టీ ఇన్ హిస్టరీ,
తారా ప్రభుత్వ కళాశాల (ఎ), సంగారెడ్డి

## జూన్ '21 పజిల్ జవాబులు - గలతీయులకు (4-6 అధ్యాయాలు)

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | 1 ఛే | | | | 2 జా | | | 3 మూ | |
| | | | | | దిం | | | 4 సం | ర | క్ష | కు | ల | |
| | 5 అ | తి | శ | యిం | చు | ట | | | త్వ | | | పా | |
| | | | | | కొ | | | | ము | | | త | |
| | 6 వా | గ్దా | న | ము | ను | బ | ట్టి | | | | | ము | |
| | | | | | ట | | | 7 ద | త్త | పు | త్రు | ల | 8 ము |
| 9 సా | | | 10 శ | | | | | | | | | | హా |
| త్వి | | | రీ | | | | | | | 11 యె | | | గ్ర |
| 12 క | ల | వ | ర | పె | ట్టు | వా | డు | | | రూ | | | ని |
| మై | | | దౌ | | | | | | 13 యె | ష | యా | | శా |
| న | | | ర్భ | | | | | | | లే | | | అ |
| | | | ల్యం | | 14 శ | రీ | ర | కా | ర్య | ము | లు | | |

**విజేతలు**

1. పి. రాణి జగదీష్, మిర్యాలగూడ 2. శారద కిషోర్, ఏయూ జోన్ 3. వై. సంతోష ఇమ్మాన్యుయేల్, సంగారెడ్డి

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.